జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 154 విశాఖపట్నం మంగళవారం 30 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

bahujan bazaar

మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్



To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# జగనన్నంటే ద్వేషం లేదు

## ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల



కడప, ప్రజాపాలన ప్రతినిధి: "ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరగాలి, ప్రత్యేక హోదా ఇవ్వాలి, పోలవరం కావాలి, పిల్లలకు ఉద్యోగాలు రావాలి, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ రావాలి, అప్పటి వరకూ వైఎస్ రాజశేఖరరెడ్డి బిడ్డ తాను పుట్టిన గడ్డను వీడదు,మడమ తిప్పను, పోరాటం ఆపను, నా రక్తం వైఎస్ రాజశేఖరరెడి రక్తం, నా పేరు వైఎస్ షర్మిల రెడ్డి, పులి కడుపున పులే పుడుతుంది. ఎంత గీ పెట్టిన నా పేరు వైఎస్ షర్మిల రెడ్డే , ఏం పీక్కుంటారో పీక్కోండి. ఖబడ్దార్, నాకు భయం లేదు", అని ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. కడప పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో సోమవారం కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి మాట్లాడుతూ, ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి, మన జాతకాలు మారాలి, భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవాలి. లేక పోతే మరో ఐదేళ్లు తిప్పలు తప్పవు, బీజేపీతో ఆంధ్రుల బానిసత్వం పోవాలి, కాంగ్రెస్ పార్టీ రావాలి, అప్పుడే ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హోదా, కడప స్టీల్ ఫ్యాక్టరీ, రైతులకు రుణమాఫీ వస్తాయి, అని షర్మిలా రెడ్డి వివరించారు. ఇక కాంగ్రెస్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కాదు, సైన్యంలా పని చేయాలి, కడపలో కాంగ్రెస్ పరిస్థితి తెలుసు, ఎందుకంటే ఇది జగన్ మోహన్ రెడ్డి జిల్లా, కాంగ్రెస్ పై వ్యతిరేక ఉంటుంది, నాకు జగనన్నపై ద్వేషం లేదు, ఆయన పాత జగనన్న కాదు, సీఎం తరువాత జగనన్న మారిపోయాడు, ఈ జగనన్న ఆ జగన్న కాదు అని షర్మిలా రెడ్డి ఉద్వేగంగా వివరించారు.

**జగనన్న కోసం పాదయాత్ర చేశా..**

జగనన్న కోసం, వైసీపీ కోసం 3200 కిలోమీటర్లు కేవలం ఒక్క మహిళగా పాదయాత్ర చేశాను. కానీ ఈ వైసీపీ కేడర్ కు కనీసం కృతజ్ఞత లేదు, రోజుకో జోకర్ను వస్తున్నాడు, ఉచ్చం నీచం లేకుండా, సిగ్గు శరం లేకుండా వ్యక్తిగత ఆరోపణలతో ఈ జోకర్లు రెచ్చిపోతున్నారు, ఆడపిల్లని ఇంగితం లేకుండా నా వ్యక్తి జీవితాలపై చెలరేగిపోతున్నారు, అయినా నేను భయపడను, అని షర్మిలారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిలను సీఎం చేయాలని, జగన్ ను జైలులో పెట్టాలని తన భర్త అనిల్ అప్పటి మంత్రి ప్రణబ్ ముఖర్జీని కోరారని ఓ జోకర్ సోషల్ మీడియాలో చెప్పాడని, కానీ ప్రణబ్ ముఖర్జీని తన వదిన భారతీరెడ్డి సహా తన భర్త కలిశారని, ప్రణబ్ను తన భర్త ఏం కోరాడో వదినమ్మ భారతీరెడ్డి సాక్ష్యం చెప్పాలని షర్మిలా రెడ్డి డిమాండు చేశారు.

# ఫిబ్రవరి రెండోవారంలో అనంతపురంలో "సిద్ధం" సభ

## మంత్రి పెద్దిరెడ్డి




తిరుపతి : వచ్చే ఎన్నికలకు పార్టీ వర్గాలను సన్నద్ధం చేసే నిమిత్తం నిర్వహించే సిద్ధం సభల పరంపరలో భాగంగా రాయలసీమ ప్రాంతానికి సంబందించిన సభను ఫిబ్రవరి రెండో వారంలో అనంతపురంలో నిర్వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈరోజు తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన తిరుపతిలో సన్నాహక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, మంత్రులు ఉష శ్రీచరణ్, ఆర్కే రోజా, రాయలసీమలో 7 పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ఇంచార్జీల ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమలో 7 పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ఇంచార్జీలతో సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను తెలుసుకున్నామని చెప్పారు. ముందుగా అనుమతి తీసుకున్న ముగ్గురు తప్ప అనంతపురం, హిందూపురం, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల లోక్ సభ నియోజకవర్గాలను సంబంధించిన ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు అందరూ పాల్గొన్నారని తెలిపారు.అనంతపురంలో ఫిబ్రవరి రెండో వారంలో నిర్వహించ తలపెట్టిన సిద్దం సభకు ఐదు లక్షలకు పైగా జన సమీకరణ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా మూడు ఎమ్మెల్యే నియోజకవర్గాలను కూడా ఈసారి కైవసం చేసుకునేలా రాయలసీమలో కృషి చేస్తున్నామన్నారు. సత్యవేడు శాసనసభ్యుడు ఆదిమూలం తనపై చేసిన విమర్శల గురించి ప్రశ్నించగా.. ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని జవాబిచ్చారు. నేనెలాంటి వాడినో ప్రజలందరికీ తెలుసునని అన్నారు.

**షర్మిల వేషం కాంగ్రెస్ ది – స్క్రిప్ట్ చంద్రబాబు ది మంత్రి రోజా**

రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్ పార్టీ లో చేరి రాష్ట్ర అధ్యక్షురాలు అయిన వై ఎస్ షర్మిల వేషం కాంగ్రెస్ పార్టీ దే అయినా స్క్రిప్ట్ మాత్రం చంద్రబాబు దే అని స్పష్టం అవుతోందని రాష్ట్ర మంత్రి ఆర్ కే రోజా అన్నారు. ఈ రోజు తిరుపతి లో జరిగిన రాయలసీమలో


(మిగతా 3లో..)

# రెచ్చిపోయిన సముద్రపు దొంగలు... రంగంలోకి భారత నౌకా దళం



విశాఖ: : మరోసారి అరేబియన్ సముద్రంలో రెచ్చి పోయారు. సముద్రపు దొంగలు. – ఇరాన్ కి చెందిన మత్స్యకార ఓడ ఇమాన్ ను హైజాక్ చేసారు. – కొచ్చికి 700 నాటికల్ మైళ్ల దూరంలో ఓడను హైజాక్ చేసి 17 మంది సిబ్బందిని బందీలుగా పట్టుకున్నారు. . వారిని రక్షించేందుకు ఐఎన్ఎస్ సుమిత్ర, అడ్వాన్సడ్ లైట్ హెలిక్యాప్టర్ ధ్రువ్ ను రంగంలో కి దించింది భారత నౌక దళం– ఐఎన్ఎస్ సుమిత్ర వెంటనే హైజాక్ నౌ కను చుట్టు ముట్టి – సోమాలియా వైపు సముద్రపు దొంగలను తరిమి వేసింది.

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల




న్యూఢిల్లీ : రాజ్యసభ స్థానాలకు ఎన్నికల కమిషన్ సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది.మొత్తం 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది సభ్యులకు ఎంపికకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఫిబ్రవరి 8న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 15వ తేదీన నామినేషన్లకు దాఖలు చేయాల్సి ఉంటుంది.ఫిబ్రవరి 16న నామినేషన్ల పరిశీలన పూర్తి చేయనుంది. నామినేషన్ల ఉపసంహారణకు చివరితేది ఫిబ్రవరి 20. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించగా.. అదే రోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ జరగనున్నట్లు ప్రకటించింది.ఉత్తరప్రదేశ్లో పది స్థానాలకు, బీహార్ 6, మహారాష్ట్రలో 6, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్లలో ఐదేసి స్థానాల చొప్పున, గుజరాత్, కర్ణాటకల్లో నాలుగేసి స్థానాల చొప్పున, ఒడిస్సా, రాజస్థాన్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లలో మూడేసి స్థానాల చొప్పున, హర్యానా, ఛత్తీస్గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్లలో ఒక్కో రాజ్యసభ స్థానానికి పోలింగ్ జరగనుంది.

# మీతో మీరే పోటీపడండి: మోడీ



న్యూఢిల్లీ : విద్యార్థులు ఇతరులను పోటీగా భావించకుండా .. తమకు తామే పోటీగా భావించాలని ప్రధాని మోడీ పేర్కొన్నారు. అలాగే మీ పిల్లల రిపోర్టు కార్డులను మీ విజిటింగ్ కార్డుల్లా పరిగణించవద్దని ప్రధాని మోడీ తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం 'పరీక్షా పే చర్చ' ఏడో ఎడిషన్ సందర్భంగా ప్రధాని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులే భారతదేశ భవిష్యత్తు రూపకర్తలుగా అభివర్ణించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత విస్తృతమవుతుండడంతో .. ఈ కార్యక్రమం తనకు కూడా పరీక్షలాగా మారిందని అన్నారు. పోటీ, సవాళ్లు జీవితంలో స్ఫూర్తినిస్తాయని.. అయితే పోటీ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మీ పిల్లలను మరొకరితో పోల్చకూడదని, అది వారి భవిష్యత్తుకు హాని కలిగించవచ్చని అన్నారు. కొందరు తమ పిల్లల రిపోర్ట్ కార్డులను విజిటింగ్ కార్డుగా పరిగణిస్తారని, ఇది మంచిది కాదని అన్నారు. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి మూడు రకాలుగా ఉంటుందని ప్రధాని వివరించారు. సహ విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి ఎదురైతే.. ఒక్కోసారి పిల్లలు తాము రాణించలేకపోతున్నామని ఒత్తిడిగా ఫీలవుతారని అన్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు ప్రిపరేషన్ సమయంలో చిన్నచిన్న లక్ష్యాలను ఏర్పరుచుకుని, క్రమంగా మీ పనితీరును మెరుగుపరుచుకోవాలని, దీంతో మీరు పరీక్షలకు సిద్ధమవ్వచ్చని అన్నారు. గత కొన్నేళ్లుగా ప్రధాని ఈ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

కరోనా కారణంగా నాలుగో ఎడిషన్ను ఆన్లైన్లో నిర్వహించారు. ఈ ఏడాది భారత మండపంలో టౌన్హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి 2.26 కోట్ల మంది నమోదు చేసుకున్నారు. ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం నుండి ఇద్దరు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయురాలితో పాటు కళా ఉత్సవ్ విజేతలు హాజరయ్యారు.

SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-* |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

## ఇసుక దోపిడీ మట్టి దోపిడీ అక్రమ రవాణాలపై కలెక్టర్కు ఆధారాలతో ఫిర్యాదు: కొల్లు రవీంద్ర



మచిలీపట్నం. జనవరి 29 ప్రజాపాలన : పేర్ని నాని అతని అనుయాయులు వందలాది లారీలతో అక్రమంగా మట్టి ఇసుక తరలింపు దందాపై ఆధారాల ను కలెక్టర్ అందించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను మభ్యపెట్టి దొంగ పట్టాల పంపిణీలోఅధికారుల పాత్ర పైగుమ్మటాల చెరువు ఆక్రమణలో అధికారుల లాలూచీని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేమని,సి ఆర్ జెడ్ వన్ ఏ లో అక్రమ తవ్వకాలుకుమ్మరగూడెం సర్వే నంబర్ 179, 180, 181కి చెందిన 26 ఎకరాల మడుగు పోరంబోకు భూ ఆక్రమణ ఆధారాలను,ఎమ్మెల్యే ముసుగులో పేర్ని నానీ చేస్తున్న అవినీతి దందాల చిట్టాను కలెక్టర్ కు వివరించామన్నారు. దీంతోపాటు ఎమ్మెల్యే పేర్ని నానికి సహకరిస్తున్న అధికారుల పై కూడా ఫిర్యాదు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మోటమర్రి బాబా ప్రసాద్, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ భాష, తెలుగుదేశం నాయకులు వాలిసేట్టి తిరుమలరావు, వాటపల్లి రమేష్, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలుష్యం నుండి కాపాడండి.. తనకుటూరు పాలెం రైతులు

మచిలీపట్నం. జనవరి 29 ప్రజాపాలన : గోమతి రైస్ మిల్ కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయని దాని నుండి కాపాడాలని సోమవారం రైతులు కృష్ణాజిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గూడూరు మండలం తరకటూరు పాలెం లో పొలాలకి నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేసిన గోమతి రైస్ మిల్లు వల్ల ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నామని కాల్చిన ఊక నుసి మసి వల్ల వారికి అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని, ఉపర్తిత్తులు వ్యాధులు ఉన్నవారు చాలా ఇబ్బందులు గురవుతూ బాధపడుతున్నారని, నివారణ చర్యలు తీసుకోమని మిల్లు వారిని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా వారు దురుసుగా మాట్లాడి దిక్కు ఉన్న చోట చెప్పుకో అని బెదిరిస్తున్నారని, కావున కలెక్టర్ గారు తగిన చర్యలు తీసుకొని ఆ ప్రాంత వాసులకు తగిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడ నాగ రాజేంద్రకుమార్, కమ్మిలి రమణ, పోతన తాతారావు,కమ్మిలి రవీంద్ర,గురు ప్రసాద్, అమ్మిరెడ్డి హరినాథ్, కోన రామకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం భూస్థాపనే లక్ష్యం: బండి రామకృష్ణ




మచిలీపట్నం : బండి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తారని మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలిపారు మ్యానిఫెస్టో, ప్రచార అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని జనసేన, టీడీపీ కలవకూడదని చాలా మంది ఎదురు చూశారని ప్రయత్నాలు కూడా చేశారని అన్నారు. ఇరు పార్టీలు కలిసి పని చేస్తే ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందని రాష్ట్ర పార్టీ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని తెలిపారు జనసేన,టిడిపి పొత్తులో ఉన్నందున పొత్తు ధర్మాన్ని పాటించాలని పొత్తులు,సీట్ల విషయం ఇరు పార్టీల అధినేతలు చర్చించుకుని నిర్ణయాలు ప్రకటిస్తారని తెలిపారు సగం సగం సమాచారంతో ఎవరు మాట్లాడిన జనసేన టిడిపి శ్రేణులు స్పందించకుండా సమన్వయం పాటించాలని అన్నారు జనసేన టిడిపి పొత్తులో భాగంగా అభ్యర్థి ఎవరైనా రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయానికి కట్టుబడి పని చేయాలనిజనసేన, టీడీపీ సంయుక్తంగా కలిసి సమావేశాలు పెట్టుకుని ముందుకు సాగుతామనివైసీపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం మేమంతా కలిసి పని చేస్తామని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ జనసేన పార్టీ 8.వ డివిజన్ ఇంచార్జ్ కర్రి మహేష్,4వ డివిజన్ ఇంచార్జ్ పినిశెట్టి వేణు, కంచర్లపల్లి సీతయ్య, వినయ్ మణికంఠ జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాపు సేవా ట్రస్ట్ అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన

### జనసేన పార్టీ సీనియర్ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సామాజిక సేవలు



చీరాల, జనవరి 29, ప్రజాపాలన : జనసేన పార్టీ సీనియర్ నాయకులు రావూరి బాలాజీ ఆర్థిక సహకారంతో, స్వర్గీయ రావూరి వెంకట సు బ్బయ్య, మీనాక్షమ్మ ల జ్ఞాపకార్థం, చీరాల కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. భవన నిర్మాణ, అసంఘటిత కార్మిక శ్రేణులకు, వరుసగా పదోవ సోమవారం, దుగ్గిరాలగోపాలకృష్ణయ్య వీవర్స్ కాలనీ(300 కాలనీ)లో, కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, జనసేన యువత సహకారంతో, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ సీనియర్ నాయకులు రావూరి బాలాజీ, వీర మహిళలు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో స్నేహ క్లబ్ ముందంజ




బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి : బాపట్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ నందు జరిగిన స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఆత్మీయ సమావేశము నకు స్నేహ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కాగిత వరప్రసాదరావు అధ్యక్షత వహించినారు .ఈ సందర్భంగా బాపట్ల పరిధిలో ఉన్న ముగ్గురు కు సంస్థ తరఫున సహాయం చేయుట జరిగినది .స్థానిక దరివాద కొత్తపాలెం నివాసి వికలాంగుడైన ఆర్ .పోలిరెడ్డికి తన జీవనమును పెంచుటకు వెయిట్ మిషన్ ను స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ కటికల సౌభాగ్యరావు అందజేయడం జరిగినది. మరొక పేద విద్యార్థి చిరంజీవి నక్క .శ్రీ నిచ్చల్ పదో తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్ములపాలెం నుండి హాకీ ఆటోలో జాతీయస్థాయిలో ఎంపిక కాబడి చెన్నైలో జరిగిన పోటీలోరెండో స్థానం సాధించినందుకు, స్నేహ సంస్థ తరఫున ఘనంగా సత్కరించి, ఆర్థిక సహాయం చేయుట జరిగినది. మరొక విద్యార్థిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరుప్రోలు వారి పాలెం నుండి నాయుడు లీలా ప్రసన్న జాతీయస్థాయిలో లాంగ్ జంప్ లో ఎంపీ కాపాడి ఫిబ్రవరి 16వ తేదీన గుజరాత్ లో తన ప్రదర్శన నిమిత్తం అయ్యే ఖర్చులు సగం 5000 రూపాయలను స్నేహ సంస్థ చైర్మన్ డాక్టర్ కటికల సౌభాగ్యరావు అందజేసి ,సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ కటిక సౌభాగ్యరావు మాట్లాడుతూ గత 24 సంవత్సరాల నుండి స్నేహ సంస్థ ద్వారా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను, పేద విద్యార్థులకు స్కాలర్షిప్లను, ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు సంస్థ చేయూతనిస్తూ ముందుకు వెళుతున్నదని, తమ తల్లిదండ్రుల పేరుతో కేకేఎం సంస్థ ద్వారా కూడా సేవలు అందిస్తున్నామని తెలిపారు. స్నేహ సంస్థ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కాగిత వరప్రసాద్ మాట్లాడుతూ పుస్తకము లేక చదువు ఆగకూడదు సహకరిద్దామని మంచి ఆశయంతో పొన్నూరు, బాపట్ల పరిధిలో అనేక వందల మంది విద్యార్థులకు సహకరించుట జరిగిందని అన్నారు. మాస్టర్ కీ టీ .వి. బాపట్ల కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ చైర్మన్ డాక్టర్ కటిక సౌభాగ్య రావు పే బ్యాక్ టు సొసైటీఅనే మంచి నినాదంతో, సేవ చేసే వారే రారాజు అని ,మంచి సంకల్పంతో అటు విద్యార్థులకు ఉపాధ్యాయులను ప్రోత్సహించుట అభినందనీయమని అన్నారు. పై ఆత్మీయ సమావేశంలో పై ముగ్గురులకు సంస్థ తరఫున సహకారం అందించడం సంతోషదగిన విషయమని స్నేహ సంస్థ ట్రెజరర్ కటికల మోషే తెలివినారు. పై సేవా కార్యక్రమాల సభలో డాక్టర్ జి చార్వాకులు ,నమ్మి అప్పారావు వెూవర్తి. జాను, వి .సాంబశివరావు మరుప్రోలువారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అమీర్ శెట్టి. రమాదేవి, జమ్ములపాలెం ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి వీరచంద్ర ,మరుప్రోలు వారి పాలెం ఉన్నత పాఠశాల పి .ఈ .టీ. జి. మారుతి, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లెక్చరర్ శ్రీ వి. ప్రసన్నాంజనేయులు, విలియం బూత్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ కంభంపాటి గోపాల్ శర్మ, ఉపాధ్యాయులు ఉలిసి.శ్రీనివాసరావు, రవీంద్ర, పొన్నూరు స్నేహ ఆఫీస్ అడ్మిన్ ప్రకాష్ ,వంశీ ,మోహన్ ,రవి, డాక్టర్ విజయకుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ రైల్వేలో 1 ఏప్రిల్, 2023 నుండి 31 డిసెంబర్, 2023 వరకు 9 నెలల వ్యవధిలో రికార్డు స్థాయిలో మూలధన వ్యయం వినియోగం







హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ రైల్వేలు సుమారుగా ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో అనగా డిసెంబర్ 2023 వరకు 75% మూలధన వ్యయం వినియోగం (మునుపటి కంటే అత్యధికంగా) చేసింది. భారతీయ రైల్వేలు ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 2023 వరకు మొత్తం మూలధన వ్యయం(రూ. 2.62 లక్షలు కోట్ల)లో 75 అంటే సుమారుగా రూ. 1, 95,929.97 కోట్ల వినియోగాన్ని నమోదు చేసింది. భారతీయ రైల్వేలు డిసెంబర్ 2022లో ఇదే కాలంలో, రూ . 1 ,46,248.73 కోట్లు వ్యయం వినియోగం చేసింది. ఈ సంవత్సరం మూలధన వ్యయం వినియోగం గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే సుమారు 33 శాతం ఎక్కువ. ఈ పెట్టుబడి నూతన లైన్లు, డబ్లింగ్, గేజ్ మార్పిడి మరియు ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడం వంటి వివిధ మౌలిక సదుపాయాల కల్పనలో కనిపిస్తుంది. రైల్వేలో ప్రయాణికుల భద్రత అత్యంత కీలకం. దీనికి సంబంధించిన పనులను అభివృద్ధి పరచడానికి గణనీయంగా ఖర్చు పెట్టబడింది. దక్షిణ మధ్య రైల్వే ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో అనగా డిసెంబర్ 2023 వరకు సుమారుగా 83% మూలధన వ్యయం వినియోగాన్ని చేయగలిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే మొత్తం మూలధన వ్యయ బడ్జెట్ కేటాయింపు అయిన రూ. 16,599 కోట్ల లో డిసెంబర్ 2023 వరకు రూ. 13,690 కోట్లు అంటే సుమారుగా 83 శాతం వినియోగించడం జరిగింది. గడచిన ఆర్థిక సంవత్సరం డిసెంబర్ 2022 వరకు దక్షిణ మధ్య రైల్వే రూ. 5,878 కోట్లు మూలధన వ్యయం చేసింది. ఈ సంవత్సరం ములధన వ్యయం గత ఏడాది ఇదే కాలముతో పోల్చితే సుమారు 43 % అధికం. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో మూలధన వినియోగంలో సాధించిన పురోగతికి బృందాన్ని అభినందించారు మరియు ప్రతి దశలో ప్రాజెక్ట్ అమలు వేగంగా జరిగేలా ఖచ్చితమైన ప్రణాళికను కొనసాగించాలని సూచించారు.

## ఈనెల 30వ తేదీ కల్లా కుల గణన పూర్తి కావాలి: రాజాబాబు

మచిలీపట్నం. జనవరి 29 ప్రజాపాలన :జిల్లాలో కుల గణన సర్వే కార్యక్రమం వేగవంతం చేసి ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్వో పెద్ది రోజా, జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కులగణన, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, ధాన్యం సేకరణ, ఆడుదాం ఆంధ్ర, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 85.94 శాతం కుల గణన సర్వే పూర్తయిందని, సర్వేను మరింత వేగవంతం చేసి మిగిలిన సర్వే ఈనెల 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు.సర్వేలో తాడిగడప, మచిలీపట్నం, ఉయ్యూరు, పెడన ప్రాంతాల్లో సర్వే శాతం జిల్లా సరాసరితో పోలిస్తే కొంత తక్కువగా ఉందని ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ ప్రాంతాల్లో సర్వేను పూర్తి చేయాలన్నారునవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ఈ నెల 30వ తేదీ నుండి మొదలవుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 71 వేల ఇంటి స్థలాలకు గాను 85 శాతం మ్యాపింగ్ జరిగిందని నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఈరోజు సోమవారం ట్రయల్ రన్ చేపట్టి డమ్మీ రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతుందో పరిశీలించాలన్నారు.ధాన్యం సేకరణలో భాగంగా గోనె సంచులు కొరత రాకుండా పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు తలెత్తే సమస్యలను అధిగమించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 30వ తేదీన నియోజకవర్గస్థాయిలో ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు, 31వ తేదీన జిల్లాస్థాయిలో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు సజావుగా చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల నిర్మాణం పూర్తయిందని, మరుగుదొడ్ల నిర్మాణం కూడా ఈరోజు పూర్తి చేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, తహసిల్దార్లు,ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి: టీ.తాతయ్య

మచిలీపట్నం . ప్రజాపాలన ప్రతినిధి: స్పందనలో ఇచ్చిన ఫిర్యాదును బుట్ట దాఖలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి తాతయ్య అన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామంలోని దళితవాడలో గల 208 నెంబర్ పోలింగ్ స్టేషన్ను నిడమర్రు గౌడ పాలెంలోకి మారుస్తున్నారని, అలా కాకుండా దళితవాడలోనే ఉంచాలని08-01-24 వ తేదీన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన, ఇంతవరకు అధికారులు ఎవరూ గ్రామంలోకి రాకుండా పిఎస్ మార్పుకే చూస్తున్నారని అందువల్ల జిల్లా కలెక్టర్ ఆ అధికారులపై చర్యలు తీసుకొని పోలింగ్ స్టేషన్ మార్చకుండా అక్కడే ఉంచాలని మరల ఈరోజు కలెక్టర్కు రిప్రజెంటేషన్ ఇచ్చామన్నారు. నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ దళితులపై ప్రస్తుత ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని, అధికారులు, స్థానిక నాయకుల ఒత్తిడితో పోలింగ్ స్టేషన్ మార్పు చేయడానికి సిద్ధపడ్డారని, కలెక్టర్ తక్షణమే విచారణ జరిపించి పాత స్థానంలోనే పోలింగ్ స్టేషన్ ఉండేలా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు ప్రజలు జోజి బాబు, ఏ ఫ్రాన్సిస్, ఎం యోహన్, బి నరేష్ ,ఎం జోషి, ఎం హర్ష బాబు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ పేరాల అంకినీడు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం

చీరాల, జనవరి 29, ప్రజాపాలన : లయన్స్ క్లబ్ పేరాల అంకినీడు వారి ఆధ్వర్యంలో, పేరాల ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు, దంత సంరక్షణ శిబిరం నిర్వహించడంతోపాటు, ఉచితంగా బ్రష్లు, పేస్టులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరా నికి, శ్రీదేవి దంతవైద్యశాల వైద్యురాలు డాక్టర్ పి.అపర్ణ హాజరై, ఉచిత వైద్యసేవలు అందించి, దంతసంరక్షణకై తీసుకోవాల్సినచర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దంతాల సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు పాటిస్తే, చాలాకాలం దంతసమస్యలు రాకుండా, దంతా లను కాపాడు కోవచ్చని, డాక్టర్ అపర్ణ అన్నారు. రోజుకు రెండు పూటలా బ్రష్ చేసుకోవడం ద్వారా, పళ్ళను కాపాడుకోవచ్చన్నారు. పళ్ళ మధ్య లో ఎటువంటి వస్తువులు పెట్టి తిప్పరాదని సూచిస్తూ, బ్రష్ చేసుకునే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అంకినీడు అధ్యక్షులు దొంతినేని శ్రీ కాంత్, కార్యదర్శి శ్రీనివాసు, అమర్నేని ఉదయభాస్కర్, నల్లూరి కృష్ణ, సరోజ, పవని భానుచంద్రమూర్తి, రమణారావు, సుందర రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేసేవారికి, సమాజంలో గుర్తింపు

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ కె.రెహనా

చీరాల, జనవరి 29, ప్రజాపాలన : నిబద్ధతతో పనిచేసే వారికి, సమాజంలో ఎల్లప్పుడూ గుర్తింపు వస్తుందని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ కె. రెహనా అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, ఒకేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ కె.రెహనా హాజరై, వివిధ రంగాలలో విశేష సేవలందిస్తున్న 9 మందిని సన్మానించి, అవార్డులు అందజేశారు. సన్మాన గ్రహీతలలో డి.వి.సుబ్బారావు, యు.లక్ష్మణ్, అలసందలపల్లి సుబ్బయ్య, సందు నాగరాజు, దాసరి బుల్లెమ్మ, గుత్తి విశ్వేశ్వరరావు, నందనవనం రాఘవశర్మ, టి.ఏడుకొండలు, వీరాస్వామి తదితరులున్నారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణ మూర్తి, షేక్.రెహెనా, బి.హేమంత్ కుమార్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్, బాలగోకుల్కుమార్, పోలుదాసురామకృష్ణ, గుర్రం రాఘవరావు, జి.వై.ప్రసాద్, వలివేటి మురళీకృష్ణ, జాలాది కృష్ణ, కె.శ్రీనివాసబాబు, రోటరీ సభ్యులు, సన్మానగ్రహీతల కుటుంబ సభ్యు లు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా శేషు బాబుని కలిసిన విక్కుర్తి శ్రీనివాసరావు




అవనిగడ్డ ప్రజా పాలన ప్రతినిధి. (జనవరి 29) అవనిగడ్డ జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబుని మర్యాదపూర్వకంగా తన కార్యాలయంలో కలిసిన ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు. త్వరలో జనసేన పార్టీలో చేరబో తున్నట్లు ప్రకటించిన విక్కుర్తి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించిన కొవ్వలి



నరసాపురం, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొల్లు పెద్దిరాజు మనవడు తిరుమాని చోక్షిత్ శ్రీవర్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. దీనిపై కొల్లు పెద్దిరాజు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడును సంప్రదించి విషయం తెలపగా తక్షణమే స్పందించిన కొవ్వలి రామ్మోహన్ నాయుడు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం తన నివాసంలో అందజేశారు. చోక్షిత్ శ్రీ వర్మ అనారోగ్యం నుండి సత్వరమే కోలుకోవాలని రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.

## తోట నరసింహను కలిసిన దళిత నాయకులు



గోకవరం ప్రజా పాలన జనవరి 29.: మాజీ మంత్రి ,మాజీ పార్లమెంట్ సభ్యుడు జగ్గంపేట వైకాపా ఇన్చార్జి తోట నరసింహం ను సోమవారం మండలంలోని దళిత నాయకులు కలవడం జరిగింది. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరసాల ప్రసాద్ ఆధ్వర్యంలో గోకవరం మండలం వైయస్ఆర్ ఎస్సీ సెల్ కన్వీనర్ బి జ్జి రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చా మోహన్, గోకవరం ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు మందపాటి సతీష్ వైఎస్ఆర్సిపి నాయకులు మచ్చా మురళి, గోళ్ళ చిన్ని, వైకాపామండల సోషల్ మీడియా కన్వీనర్ అంబటి ప్రసన్న, ఆకాష్ సన్నీ, తాలేటి నాగేంద్రుడు, రూపం వాడపల్లి, అంబటి శ్రీ కుమార్ తదితరులు తో ట నరసింహం ను కలిసి గోకవరం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత గురించి చర్చించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు తోట నరసింహం ను శాలువాతో సన్మానించి పూలమాలవేసి సత్కరించడం జరిగింది.

# తీట్ల వీరయ్యను పరామర్శించిన పేర్ని కిట్టూ



గుడ్లవల్లేరు జనవరి 29(ప్రజాపాలన): రాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు తీట్ల వీరయ్య మాతృమూర్తి తీట్ల లలితమ్మ సోమవారం పరమపదించారు. గుడ్లవల్లేరులోని తీట్ల వీరయ్య నివాసం వద్ద లలితమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) తీట్ల వీరయ్యను పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా పాస్టర్ జి ప్రకాశం, పాస్టర్ సుధీర్, వి గాబ్రియేలు పలువురు లలితమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, ప్రార్థనలు చేసారు. వైఎస్సార్సీపీ నాయకులు గుదేరవి, మేరుగు నాగేంద్రం, పెనుమాల రంగారావు, గుడ్లవల్లేరు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన దళిత సంఘీయులు పలువురు లలితమ్మ మృతదేహానికి నివాళి అర్పించి సంతాపం తెలిపారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిదమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. జగనన్న సురక్ష వైద్యశిబిరాలపై సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించి వారి ప్రాణాలను నిలబెట్టే విధంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చి గత ప్రభుత్వంలో కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను పూర్తిగా చెల్లించి తండ్రి బాటలోనే వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారని అన్నారు. 2019 నాటికి ఈ పథకంలో రెండు లక్షల వరకు ఉచితంగా వైద్యం అందగా దానిని ఐదులక్షల వరకు ముఖ్యమంత్రి పెంచారని తిరిగి నేడు ఈపథకాన్ని 25 లక్షల వరకు పెంచుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వర్తించని రోగులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు పాలనలో ఏనాడు వైద్య రంగానికి ప్రాధాన్యత లేకుండా పోయిందని, పేద ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందలేదని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం కరోనాలో సైతం కరోనా వైద్యాన్ని, బ్లాక్ ఫంగస్ వైద్యాన్ని కూడా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా అందే విధంగా చర్యలు తీసుకో వడం జరిగిందన్నారు. గ్రామాలలో, మండల కేంద్రాలలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటుగా మరో ప్రక్క వైయస్సార్ హెల్త్ క్లినిక్కుల పేరుతో ప్రజలకు అతి చేరువ లో వైద్యాన్ని అందు బాటులో ఉంచడం జరిగింది అన్నా రు. భీమవరంలో జిల్లా ప్రజలకు, కృష్ణాజిల్లా సరిహద్దు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆర్థికలేమితో వైద్యాన్ని పొందలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి అనేక విధాలుగా ఉ చితంగా వైద్యాన్ని అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఒకపక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమాన్ని అమలు చేస్తూనే విద్యకు, వైద్యకు అత్యంత అధిక ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరోసారి కచ్చితంగా ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకుంటారని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు.

# బద్వేల్‌లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ పోటీ




బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: ఆల్ తెలుగు ప్రజా పార్టీ కడప నంద్యాల పరిశీలకులు ముండ్లపాటి పిచ్చయ్య తెలిపారు ఆదివారం నాడు బద్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆల్ తెలుగు పార్టీ 12 గ్యారెంటీలతో ప్రజల ముందుకు వస్తుందని ఆంధ్రప్రదేశ్లో అత్యధిక జనాభా గల బీసీ వర్గాల నుండి సీఎం చేయడమే ప్రధాన చేయమని అన్నారు ప్రతి ఒక్కరూ లక్ష అధికారులు కావడమే పార్టీ సిద్ధాంతమని ఉచితంగా అందరికీ విద్య అందరికీ వైద్యం అందరికీ నివాసయోగమైన ఇల్లు ఉండాలనేదే పార్టీ సిద్ధాంతమని అన్నారు నిరుద్యోగ సమస్య నిర్మూలనకు వారికి విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించడం మధ్యమును పూర్తిగా తొలగించడం పేద బడుగు బలహీన వర్గాల వారిని అభివృద్ధి మార్గంలో పయనించడానికి అనేక సంస్కరణలు ఏర్పాటు చేయడం పార్టీ సిద్ధాంతం అన్నారు ముఖ్యంగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్రములో 175 స్థానాల్లో పోటీ చేస్తుందని ముఖ్యంగా కడప జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీకి అభ్యర్థులను నిలబెడుతుందని అదేవిధంగా నంద్యాలలో ఏడు నియోజకవర్గాల్లో అనుభవజ్ఞులైన మేధావులను పోటీలో నిలబెడుతుందని అందుకు త్వరలో పార్టీ అభ్యర్థులను ప్రకటించడానికి ఆల్ తెలుగు ప్రజా పార్టీ నేషనల్ అధ్యక్షులు కటికల శివ భాగ్య రావు గారు కృషి చేస్తున్నారని అన్నారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న రెండు కులాలే రాజ్యపాలకులుగా పని చేశారని రాష్ట్రంలోని అత్యధిక జనాభా గల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ ఏకమై బీసీ అభ్యర్థిని సీఎం చేయుటకు ముందుకు వస్తున్నారని ఏ పార్టీ చేయనంత సాహసోపేతవంతమైన పట్టుదలతో పార్టీ పనిచేస్తుందని అందుకు రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాలు సహాయ సహకార అందించాలని రాబోయే ఎన్నికల్లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ అధికారంలోకి వచ్చేదానికి అందరూ కృషి చేయాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలని ఒక ఛాన్స్ ఆల్ తెలుగు పార్టీకి ఇవ్వాలని ఆల్ తెలుగు పార్టీ మేనిఫెస్టో అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ఉందని తప్పకుండా అధికారంలోకి వస్తుందని అన్నారు కడప నంద్యాల ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆ మార్పుకు అనుగుణంగా అభ్యర్థులను నిలబెట్టి గెలుపు ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.

## ముదునూరి హయాంలో అభివృద్ధి శూన్యం: మాజీ ఎమ్మెల్యే బండారు




నరసాపురం, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి మోసం చేయటం తప్ప అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే మైకులు పగిలేలా చెప్పిన అభివృద్ధి క్షేత్రస్థాయిలో ఎక్కడా కనబడడం లేదని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు విమర్శించారు. శంకుస్థాపన చేసి నాలుగేళ్లు దాటినా పూర్తి చెయ్యని నరసాపురం మండలంలోని నవరసపురం- మేడపాడు రహదారిని బండారు మాధవ నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలోనే కాదని రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పాలనలో ప్రజలను మభ్య పెడుతూ, మోసంచేస్తూ అవినీతిమయంగా జగన్ పాలన సాగుతుందని అన్నారు. గతంలో ఎవరూ చెయ్యని, ఎన్నడూలేని అభివృద్ధి తాను చేశానని ఎమ్మెల్యే అన్నారని కావాలంటే తాను శంకుస్థాపన చేసిన పనులన్నీ చూసు కోండని సాక్షాత్తు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పత్రికాముఖంగా మాట్లాడారనీ కానీ ఎమ్మెల్యే మైకులు పగిలేలా చెప్పే అభివృద్ధి నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో ఎక్కడా కనపడటంలేదని మాధవ నాయుడు మండి పడ్డారు. నవరసపురం రహదారి గుంతలతో ప్రమాదకరం గా ఉందని ఆ రహదారిపై ప్రయాణం నరకంగా మారిందని ఆటో డ్రైవర్లు, ప్రజలు వాపోతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెప్పే మాటలకు క్షేత్రస్థాయిలో పనులకు పొంతన లేదనీ అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో పలు రహదారులను అభివృద్ధి చేశామని చెబుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నాలుగేళ్ల క్రితం నవరసపురం రహదారి పనులకు భూమిపూజ చేసినా ఇప్పటికీ మొదలుపెట్టలేదంటే ఎమ్మెల్యే అసమర్థ పాలన ఏలా వుందో ప్రజలకు తెలుస్తుందని ఆయన విమర్శించారు. నేటి నుండి ఎమ్మెల్యే ప్రసాదరాజు శంకుస్థాపన చేసిన పనులు ఏ స్థాయిలో ఉన్నాయో నియోజకవర్గాన్ని ఏస్థాయిలో అభివృద్ధి చేశారో నియోజకవర్గ ప్రజలకు తాను ప్రజలకు చూపిస్తానని మాధవ నాయుడు స్పష్టం చేశారు.

## బ్రాహ్మణులు సంఘటితంగా ఉద్యమించి, హక్కులు సాధించుకోవాలి...

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్... బుచ్చి రాంప్రసాద్

మచిలీపట్నం జనవరి 28 ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బుచ్చి రాంప్రసాద్ మచిలీపట్నం సిడింబి అగ్రహారంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు.నాలుగున్నర సంవత్సరాలు గా వైసీపీ పాలనలో పేద బ్రాహ్మణులు భిక్షాటనలు చేసుకునే స్థితికి వచ్చారు అన్నారు.గత టిడిపి ప్రభుత్వంలో నిరుపేద బ్రాహ్మణుల కోసం చంద్రబాబు కోట్లాది రూపాయలు బడ్జెట్లో నిధులు కేటాయించి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆ నిధులను నిరుపేద బ్రాహ్మణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా చంద్రబాబుఅందజేశారు అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రజా ప్రతినిధులు బ్రాహ్మణులను నమ్మించి బ్రాహ్మణ ఓట్లతో గెలిచి బ్రాహ్మణులకు నెత్తిన సున్నం రాశారని ఆ విషయాన్ని రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ గ్రహించారు అన్నారు.బ్రాహ్మణుల శాపం ఈ వైసీపీ ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుంది అన్నారు. చంద్రబాబు తోనే బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం అన్నారు.ముఖ్యంగా మచిలీపట్నంలో బ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని సృష్టిస్తున్న అడ్డంకులను రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ సంఘటితమై ఎదుర్కోవాలి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు జరుపుతున్న సందర్భంగా మచిలీపట్నంలో బ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి వైసీపీ పాలకులు చేసిన అన్యాయాన్ని ప్రజలలో ఎండ కడతాం అన్నారు.బ్రాహ్మణులందరూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొరేషన్ కు పూర్వవైభవం తీసుకొచ్చి నిరుపేద బ్రాహ్మణులకు అండగా నిలుస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సాధికార సంస్థ కృష్ణా జిల్లా కన్వీనర్, పి. వి. ఫణి కుమార్, మోపర్తి సుబ్రమణ్యం, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు సాయం చేస్తే, భగవంతుని ఆరాధించినట్లే..: స్థైర్యానంద సరస్వతీ స్వామీజీ

మచిలీపట్నం జనవరి 28 ప్రజాపాలన: ప్రతి మానవుడు తనకున్న దానిలో కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మే భగవత్ సేవగా భావించాలని గుడివాడ ప్రణవాశ్రమం అధిపతి పరమహంస పరివ్రాజక స్థైర్యానంద సరస్వతి స్వామి అన్నారు.మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నం పరాస్ పేటలో నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్ లో స్థైర్యానంద సరస్వతి స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని అభిభాషణం చేశారు....చదువుకునే బాలికలకు సాయం అందజేస్తే భగవంతునికి సేవ చేసినట్లే అన్నారు. నిరుపేద బాలికలను దాతలు, విద్యావంతులు దత్తత తీసుకోవాలన్నారు. ఉయ్యూరు ఆర్డిఓ రాజు మాట్లాడుతూ....మానవతావాదం తో ప్రతి ఒక్కరూ బాలికలను ఆదుకునేందుకు ముందుకు రావాల్సి ఉంటుందని తనవంతు గా 20 వేల రూపాయలు హాస్టల్ విద్యార్థ ను లకు సాయం అందజేశారు.మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు, పి సాయి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సభా కార్యక్రమాలలో సంస్థ ప్రధాన సలహాదారుడు ప్రముఖ న్యాయవాది, లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ...సమాజ సేవలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలకు సాయం అందజేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు.మానవ సేవా మాధవసేవ అనే విధంగా మానవతా స్వచ్ఛందసేవ సంస్థ కార్యక్రమాలు జరగడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా రుద్రా ఫౌండేషన్ చైర్మన్, ఆమంచి లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ...ఒక బాలికను దత్తత తీసుకుంటున్నానని, మరో బాలికకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అన్నారు.ప్రముఖ ఎన్నారై బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నారైల సహాయ సహకారాలతో హాస్టల్ కు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా బుచ్చి రాంప్రసాద్ హాస్టల్ విద్యార్థ ను లకు ఐదువేల రూపాయల సహాయాన్ని అందజేశారు. అలాగే డాక్టర్ బి ధనవంతరి ఆచార్య 5000 రూపాయల విరాళాన్ని హాస్టల్ విద్యార్థ ను లకు అందజేశారు. స్టార్ కళాశాల వ్యవస్థాపకు లు శ్రీరామ్ ఐదు వేల రూపాయలు అందించ గా, బచ్చుల బోసు బాబు నిత్యవసర వస్తువులు, పి. వి. ఫణి కుమార్, శ్రీరామ్ హాస్టల్ విద్యార్థ ను లకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్, ఉల్లి రంగారావు, వణు కుమార్, ముదిగొండ శాస్త్రి, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, డాక్టర్ బి శ్రీనివాసచార్యులు, అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ శైలజ, పి. వి. ఫణి కుమార్, తలశిల దామోదర్, పెద్దిరాజు, కాపవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి రెండోవారంలో అనంతపురంలో "సిద్ధం" సభ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహింప తలపెట్టిన సిద్ధం సభ సన్నాహక సమావేశం లో పాల్గొనడానికి వచ్చిన ఆమె మీడియా తో మాట్లాడుతూ వైఎస్సార్ కుమార్తె అయిన షర్మిల తెలంగాణ లో పార్టీ పెట్టి యాత్రలు చేస్తున్నప్పుడు కొంత జాలి ఉండేదని , ఆ పార్టీ ని తెలుగు రాష్ట్రాన్ని విభజించిన, వైఎస్సార్ కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేసిన కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేసి ఆ పార్టీ నాయకురాలుగా వచ్చి మాట్లాడుతున్న మాటలకు అర్థం లేకుండా పోయిందన్నారు. ఒక విధంగా ఆమె నాలుగో కృష్ణుడు వంటి వారన్నారు..ఆమె వేషం మాత్రమే కాంగ్రెస్ పార్టీ దని మాట్లాడే మాటలన్నీ చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ లో ఉన్నవేనని అన్నారు. ఇక చంద్రభాబు తన హయాంలో ఏం చేసానో చెప్పుకోలేక మతి తప్పి మాట్లాడుతున్నారాణి రోజా విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన ఆయన తన గురిం చి మాట్లాడుతుండడం సిగ్గుచేటని అంటూ 10 ఏళ్లలో నేను ఒక్క రూపాయి తీసుకోలేదని అన్నారు. జగన్ గురించి విమర్శలు గుప్పిస్తున్న వారందరూ పక్క రాష్ట్రాల్లో కాపురాలు చేసుకునే వారు పండక్కి ఇంటికి వచ్చే అల్లుళ్ళ లాగా వచ్చి మాట్లాడుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. తాను ఒంగోలు నుంచి పోటీ చేస్తానని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, నా నియోజకవర్గం వదిలి ఎక్కడికీ పోవాల్సిన అవసరం లేదన్నారు. .మంత్రి పెద్దిరెడ్డి గురించి ఎం ఎల్ ఏ ఆదిమూలం మాటలాడిన మాటలు బాధ పెట్టాయని అంటూ ..వాస్తవానికి ఆయన్ను గెలిపించింది పెద్దిరెడ్డి అయితే ఆయన పైనే కక్ష సాధింపు గా మాట్లాడారని వ్యాఖ్యానించారు. ఆదిమూలం రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్టేనని అన్నారు. . సీట్లు కోల్పోయిన వారికి తప్పక న్యాయం జరుగుతుందని అన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 30, జనవరి 2024

## తమిళ సాహిత్యానికి విశ్వవ్యాప్త ప్రచారం

మాతృభాష ఎవరికైనా అమృతతుల్యమే! ఉపాధిలో, జరుగుబాటులో, గౌరవంలో, సాంస్కృతిక వాతావరణంలో అమ్మభాషకు ప్రాధాన్యం ఇస్తే- దాని చెల్లుబాటుకు ఎలాంటి ఢోకా ఉండదు. కానీ, ఈనాడు బతుకుతెరువు కోసం నేర్చుకునే భాష, అది ఆంగ్లమైనా, హిందీ అయినా, మరో భాషయినా మాతృభాష ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. జీవన పోరాట క్రమంలో మనం మాతృభాషను ఉనికిలో నిలుపుకోవడమే పెను సవాలుగా మారింది. ఈ సమస్యకు పరిష్కారం ఆలోచిస్తున్న క్రమంలో నాకు చెన్నై అంతర్జాతీయ బుక్ ఫెయిర్ నుంచి ఆహ్వానం అందింది. తమిళుల భాష పట్ల ప్రేమ ఎరుగుదును కాబట్టి, ఈ సమస్యను వారు ఎలా ఎదుర్కొంటున్నారో చూడాలని అనుకున్నాను. ఈ ఏడాది జనవరి 16 నుంచి 18 వరకు చెన్నై ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్ జరిగింది. తమిళనాడులో తమిళ అధికారిక భాషా చట్టం 1956 నుంచి అమలులో ఉంది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని విభాగాల కార్యకలాపాలూ తమిళంలోనే జరగాలి. నామఫలకాలు తమిళంలోనే ఉండాలి. అధికారిక భాషను పెంపొందించడానికి ప్రభుత్వం సెమినార్లు, శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోంది. అధికారిక భాష బాగా వాడిన వారికి పురస్కారాలు ఉంటాయి. ప్రభుత్వం తమిళ మహాసభలు, ప్రపంచ మాతృభాషా దినోత్సవం, పురస్కారాలు, సన్మానాలు వగైరాలు నిర్వహిస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం తమిళం ఆన్‌లైన్ క్లాసులు కూడా నిర్వహిస్తోంది. వీడియో ఆడియోల ద్వారా దేశ విదేశాల్లో ఉన్న వారికి తమిళ భాష నేర్పే ప్రయత్నం ఇది. అంతేకాదుబీ తమిళ్‌లో పుస్తక ప్రచురణకి, అనువాదాలకి కూడా నిధులు సమకూరుస్తుంది. విద్యార్థుల కవిత్వం, కథ, వ్యాసాలకు బహుమతులు అందిస్తోంది. ఈ పోటీలు సెకండరీ, కాలేజీ స్థాయిల్లో కూడా నిర్వహిస్తోంది. ప్రాచీన తమిళ సాహిత్యాన్ని చదివే వారికి స్కాలర్‌షిప్ ఇస్తుంది. వివిధ సందర్భాల్లో సాహిత్య సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రఖ్యాత తమిళ సాహిత్యాన్ని ప్రపంచం మొత్తానికి పరిచయం చేసే ప్రయత్నం చేస్తోంది. దాదాపు 16 మంది ఉత్తమ సాహిత్యకారులకు రూ. 10 లక్షల నుంచి రూ.25 లక్షలు చెల్లించి వారి సాహిత్యాన్ని విస్తారంగా ప్రచారం అయ్యేలా చేసింది. ఇతర రాష్ట్రాల్లో తమిళ పరిశోధకులకు నిధులు కేటాయించింది. అమెరికాలోని హాస్టన్ విశ్వవిద్యాలయంలో తమిళ పరిశోధనలకు 3 లక్ష డాలర్లు కేటాయించింది. లైబ్రరీల్లో తమిళ పుస్తకాలకు, అల్మారాలకు నిధులు అందిస్తుంది. అనువాదాలకు కూడా పెద్ద పీట వేస్తోంది. ప్రపంచ భాషలను తమిళంలోకి తీసుకొచ్చి తమిళాన్ని సుసంపన్నం చేసుకోవాలనే సుబ్రహ్మణ్య భారతి మాటలను ఆచరణలో పెట్టింది. ఈ నేపథ్యంలోనే చెన్నై ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్ జరిగింది. ఈ ఉత్సవ నినాదం 'ప్రపంచ భాషలు తమిళులకు, తమిళ భాష ప్రపంచానికి'. ఒక ప్రభుత్వం భాషను సుసంపన్నం చేసుకోవడానికి ఏమేమి చేయాలో, ఏమేమి చేయగలదో ఈ ఫెయిర్‌ను చూసి తెలుసుకున్నాను. ఈ ఫెయిర్‌కి 40 దేశాల నుంచి, మన దేశంలోని ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కొక్క డెలిగేట్‌ని ఆహ్వానించారు. ప్రఖ్యాత ప్రచురణకర్తలను, రచయితలను, అనువాదకులను ఆహ్వానించారు. మొత్తం 400 డెలిగేట్లు హాజరయ్యారు. ఈ బుక్ ఫెయిర్‌లో స్నేహం వల్ల ప్రయోజనాలను, యుద్ధాల వల్ల నష్టాలను వివరించే పిల్లల పుస్తకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వం తమిళ పుస్తకాలు ఇతర భాషల్లోకి, ఇతర భాషల పుస్తకాలు తమిళంలోకి అనువాదాలను ప్రోత్సహించే కృషి ఈ ఉత్సవంలో ప్రత్యేకంగా కనిపించింది. తమిళనాడు ప్రభుత్వం 52 తమిళ పుస్తకాలు 15 ఇతర భాషల్లోకి అనువదించడానికి నిధులు కేటాయించింది. తమిళనాడు టెక్స్ట్ బుక్స్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ గజలక్ష్మి మాట్లాడుతూ, 200 కొత్త పాఠ్య పుస్తకాలను తమిళంలోకి అనువదించాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ కె ఇలంబహారం ఓ సదస్సులో మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రచురణ సంస్థలలో అంతర్జాతీయ వ్యాపార అలవాట్లలో- రాయల్టీ ఇవ్వడం, ఒప్పందాలు చేసుకోవడం, హక్కుల బదలాయింపులలో అవగాహన పెరిగిందని అన్నారు. అది తమిళ భాషలోకి ఇతర భాషల అనువాదాలను తీసుకురాడానికి, తమిళ భాషలో సాహిత్యాన్ని ఇతర భాషల్లోకి అనువదించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అనువాదకులు, రచయితలు, ప్రచురణకర్తలు ఒక చోట కలుసుకోవడం వల్ల ప్రచురణ సంస్థలను గురించి రచయితలూ, అనువాదకులు తెలుసుకోగలిగారు. అదే సమయంలో ఏయే భాషల్లో తమ సాహిత్యం అనువాదానికి అవకాశాలు ఉన్నాయో తమిళ రచయితలుబీ తమిళ రచనలను తమ భాషలోకి అనువాదం చేసుకోగల అవకాశాలు ఎన్ని ఉన్నాయో ఇతర భాష రచయితలూ తెలుసుకోగలిగారు. ఈ వేదిక భాషపై మక్కువ ఉన్న అందరికీ ఎంతగానో ఉపయోగపడింది. ఈ కాలంలోనే కాదు, ఏ కాలంలో అయినా భాష బతకాలంటే పాలకుల ప్రోత్సాహం తప్పనిసరి . అలనాటి శ్రీకృష్ణదేవరాయలు గురించి ఈనాటికీ చెప్పుకుంటున్నామంటే ఆయన సాహిత్యానికి అందించిన ప్రోత్సాహమే కదా, కారణం. మన రాష్ట్రంలో తెలుగు భాష అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం కోరుకోవాలి అనే విషయంలో స్పష్టమైన అవగాహన ఏర్పరచుకొని, ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చే మార్గాల గురించి తెలుగు భాషాభిమానులు ఆలోచించాలి. భాష బతకడానికి రచయితలకు జీవనోపాధికి కొరత లేకుండా ఉండాలి. అనువాదకులకు ఇతర భాషల నుంచి రచనలు తెలుగులో, తెలుగు నుంచి ఇతర భాషల్లోకి అనువదించేందుకు అవసరమైన మద్దతు లభించాలి. ప్రపంచం మన లోగిలిలోకి రావాలిబీ మనం సువిశాల ప్రపంచాన్ని మన రాష్ట్ర ప్రజలకు అందించగలగాలి. ప్రచురణ కర్తలకు ప్రచురణలు అమ్ముడు పోయే అవకాశం ఉండాలి. అంటే చదువరులు పెరగాలి. గ్రంథాలయాలు పెరగాలి. అందులో ఉన్నత సాహిత్యం అందుబాటులోకి తేవాలి. భాష నేర్చుకునేందుకు, నేర్చుకున్న భాషను ఉపయోగించుకునేందుకు అవకాశాలు ఉండాలి. అంటే రాష్ట్రంలో వాడుక భాష, వ్యావహారిక భాషతో పాటుగా పాలనా భాష కూడా తెలుగు కావాలి. నిజానికి రాష్ట్రంలో చదువుకున్న వారందరూ విదేశాలకో, ఇతర రాష్ట్రాలకో వెళ్లలేరు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగువారు, ఇతర దేశాల్లో ఉన్న తెలుగువారు కూడా తెలుగు వాడుకునేటట్టు కృషి జరగాలి. భాష నవీకరించ బడాలి, ఉపయోగించబడాలి. మన రాష్ట్రంలో పనులు చేసుకునే వారికి ఇతర భాషల కన్నా తెలుగు ప్రధానంగా తెలియాల్సిన అవసరం ఉంది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# ఫేస్‌బుక్ గూటికి చేరిన తెలుగు సాహిత్యం

"మూడు పువ్వులు ఆరు కాయలన్నట్లుగా" మూడు సన్మాన సభలతోనూ, ఆరు ఆవిష్కరణ సభల తోనూ విరాజిల్లుతున్న సాహితీ కార్యక్రమాలు కరోనా విషశ్వాస తగిలి ఆర్చుకుపోయాయి. ఇంట్లోనో, పార్కులోనో, హోటల్‌లోనో, స్కూల్ కాలేజ్ ప్రాంగణాల్లోనో సాహిత్యాభి మానులు అంతా కలిసి సమూహంగా ఏర్పడి ఓ పుస్తకం గురించో, ఓ కవి, రచయిత గురించో, ఓ ట్రెండ్ గురించో, ఏదైనా ఒక సమకాలీన సమస్య గురించో ఆలోచనల్ని ఒకరికొకరు పంచుకొని మాట్లాడుకునే రోజులు కరోనా కాలంలో దూరమయ్యాయి. ఆ విషమ పరిస్థితుల్లో చాలా వరకు సామాజిక మాధ్యమాలే సాహిత్యానికి వేదిక లయ్యాయి. లాక్డౌన్ వల్ల ఇళ్లకే పరిమితమైన సాహిత్యాభి మానులంతా ఇంటర్నెట్ వేదికగా అనేక కార్యక్రమాల్ని నిర్వహించారు. అలా అలవాటుపడ్డాక కరోనా తర్వాత కూడా చాలా సమావేశాల్ని కార్యక్రమాల్ని నేడు ఇంటర్నెట్ వేదికగానే నిర్వహిస్తున్నారు. కరోనా ఎన్నో విలువైనవాటిని మన నుంచి తీసుకుపోతూ మరికొన్నింటిని మనకి పరిచయం చేసింది. వాటిల్లో అంతర్జాల సదస్సులు (ఇంటర్నెట్ కాన్ఫరెన్సులు) ముఖ్యంగా చెప్పుకోదగినవి. వాట్సాప్, ఈమెయిల్, ఫేస్బుక్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఇన్‌స్టా గ్రామ్, ట్విట్టర్ (నేటి 'ఎక్స్')... ఇలా ఎన్నో సామాజిక మాధ్యమాల్లో రకరకాల సాహిత్య విషయాల చర్చలు, సమావేశాలు, కార్యశాలలు ముమ్మరంగా సాగుతున్నాయి. గూగుల్ మీట్, జూమ్, యూట్యూబ్, మైక్రోసాఫ్ట్ టీమ్స్ వంటి వేదికలలో నిరంతరాయంగా సదస్సుల, కార్యశాలల రూపంలో విజ్ఞానస్రవంతి సాగుతూనే ఉంది. ఈ మాధ్యమాల్లో వెల్లివిరిసే విజ్ఞానంలో భాగస్వాములు కావడానికి ప్రత్యేక అర్హతలేమీ అవసరం లేదు. సాహిత్యాసక్తి కలిగివుంటే చాలు. ఆయా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, సాహితీ సంస్థలు, వ్యక్తిగత కార్యక్రమాల నిర్వాహకులు ఇచ్చిన లింకు మీద ఒక్క మీట నొక్కడంతో నేరుగా ఆ కార్యక్రమంలోకి చేరి వీక్షించవచ్చు. అప్పటివరకూ దిన, పక్ష, మాస పత్రికలలో వచ్చే సాహిత్య పుటల్ని, ఆదివారపు అనుబంధ సంచికలోని కథలను, వ్యాసాలను చదువుతూ ఉన్న పాఠకులు కరోనా మహమ్మారి వల్ల కొంతకాలం పత్రికలు స్తంభించి పోయినప్పుడు వెబ్-పత్రికలు చదవడం మొదలు పెట్టారు. కాలంతోపాటు వచ్చిన మార్పును గ్రహించి పత్రికా యాజమాన్యాలు కూడా పత్రికలను క్రమంగా ఇంటర్నెట్ ద్వారా ప్రజలకి చేరువ చేశాయి. దిన, పక్ష, మాస పత్రికల్లో ప్రచురితమైతేనే గౌరవంగా భావించే కాలం నుంచి తన స్వీయ బ్లాగ్‌లోనో, ఫేస్‌బుక్‌లోనో, లేక వెబ్ మేగజైన్స్ లోనో రాసుకునే వెసులుబాటు రావడంవల్ల రచయితల సంఖ్య గణనీయంగా పెరిగింది. తద్వారా చర్చలు, సదస్సులు, ఆవిష్కరణలు కూడా ఎక్కువయ్యాయి. ముఖ్యంగా ఎక్కువమంది కవులకు, రచయితలకు చేరువగా ఉన్న మాధ్యమం ఫేస్‌బుక్. ఈమధ్య కాలంలో, ముఖ్యంగా తెలుగులో, మిగిలిన సాంకేతిక మాధ్యమాల కన్నా ఫేస్‌బుక్ మాధ్యమం ద్వారా చర్చలు, సమీక్షలు, విశ్లేషణలు, విమర్శలు విరివిగా జరుగుతున్నాయి.



ఇదివరకు కవులు, రచయితలు తమ భావాలను, ఆలోచనలను, సిద్ధాంతాలను, సూత్రాలను పుస్తక రూపంలో ముద్రించి తీసుకు రావడానికి సంవత్సరాలపాటు సమయం పట్టేది. సాంకేతిక మాధ్యమాల వాడకం నేడు విస్తృతం అవ్వడం వల్ల కవి, రచయిత తన ఆలోచనని వెంటనే ఫేస్‌బుక్, వాట్సప్ మొదలైన మాధ్యమాల ద్వారా పాఠకలోకంతో వెంటనే పంచుకునే సౌలభ్యాన్ని ఈ మాధ్యమాలు రచయితలకి కల్పించాయి. ఎక్కడెక్కడో తెలుగు భాష కాని ప్రాంతాల్లో ఉండే తెలుగు పాఠకులు సైతం ఫేస్‌బుక్ ద్వారా తెలుగు రచనలు ప్రచురితమైన వెంటనే చదవగలుగుతున్నారు. గతంలో ఏదైనా పుస్తకావిష్కరణ పెట్టుకొని పుస్తక సమీక్ష చేసే సదస్సుల్లో ముప్పై నుండి యాభైమంది పాల్గొనడం చాలా కష్టంగా ఉండేది. ఫేస్‌బుక్ మాధ్యమం ద్వారా ఈ సంఖ్య గణనీయంగా పెరిగింది. ఫేస్‌బుక్ లైవ్ కార్యక్రమంలో వంద నుండి రెండు వందల వరకు పాఠకులు చేరుతున్నారు. దానికి కారణం వ్యక్తులు భౌతికంగా ఎక్కడ ఉన్నాసరే తమ దగ్గర ఉన్న సెల్‌ఫోన్, ఐపాడ్, ల్యాప్‌టాప్, కంప్యూటర్ మొదలైన ఉపకరణాలతో కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉండటం. అలాగే కొందరు సాహితీవేత్తలు నిర్వాహకులు వారంవారం ఒక ప్రముఖ కవి గురించో, రచయిత గురించో, కథల గురించో, విమర్శ గురించో లేదా ఒక వాద సాహిత్యం గురించో ఆయా రంగాల్లో కృషి చేసిన నిష్ణాతులైన వక్తల చేత ఫేస్‌బుక్‌లో ఉపన్యాసాలను ఇప్పిస్తున్నారు. అలాంటి పనిని చేబూనిన నిర్వహణ కమిటీలు కొన్ని ఉదాహరణకు: బహుజన కథా ఊట (పసునూరి రవీందర్, సంగిశెట్టి శ్రీనివాస్, చందు తులసి, జి. వెంకటకృష్ణ, మల్లిపురం జగదీశ్), సంతకం కవిత్వ పరామర్శ (ఎం.ఎం. వినోదిని), తెలంగాణ స్వేరో సర్కిల్ (పసునూరి రవీందర్), హర్యాలీ ముస్లిం వాద సాహిత్యం (స్కైబాబా, షాజహానా), హృదయగానం (కవి సమ్మేళనం), సాహితీ సౌరభం (మంచికంటి, శ్రీరామ్ పుప్పాల, శ్రీనివాసగౌడ్), రాయలసీమ సాహిత్య సభ (రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, బండి నారాయణస్వామి, జి. వెంకటకృష్ణ, దాదాహయాత్, చిలుకూరి దీవెన, సడ్లపల్లి చిదంబరరెడ్డి), రాయలసీమ సామాజిక - సాంస్కృతిక ఉపన్యాసాలు (అప్పిరెడ్డి హరినాథరెడ్డి), కథా మానసీయం (మానస ఎండ్లూరి) మొదలైనవి పేర్కొనవచ్చు. ఈ కార్యక్రమాల్ని వీక్షించే శ్రోతలు మూడు రకాలుగా కనిపిస్తారు. ఆసక్తితో విని కొత్త విషయాలను తెలుసుకోవాలనే శ్రోతలు మొదటి రకంవారు. అదేవిధంగా నిర్వాహకుల దృష్టిలో తాను కూడా కార్యక్రమంలో పాలుపంచుకున్నాను అని తెలియడంకోసం కార్యక్రమానికి హాజరయ్యే వ్యక్తులు రెండవ కోవకు చెందినవారు. మాట్లాడే వక్తను బట్టి కార్యక్రమానికి వచ్చే శ్రోతలు కూడా లేకపోలేదు. వీరు మూడవ విభాగానికి చెందినవారు. ఇలా ఫేస్‌బుక్ సాహిత్య విజ్ఞానం ఆయా రీతుల్లో శ్రోతలకి చేరుతుంది. ఫేస్‌బుక్ ఉపన్యాసాలన్నీ ఒక ఎత్తు అయితే, ఫేస్ బుక్ సాహిత్య రాతలు మరో ఎత్తు. సాహిత్యంలో వస్తున్న కొత్త పోకడలను, ధోరణులను ఎప్పటికప్పుడు రచయితలు గమనిస్తూ ఫేస్‌బుక్ వేదికగా కవితలు, కథలూ, కొందరైతే నవలలూ విస్తృతంగా రాస్తున్నారు. అంతేగాక కొన్ని సమూహాలు ప్రత్యేకంగా శీర్షికలు నిర్వహించి ఆయా సాహిత్య ప్రక్రియల్లో కృషి చేసిన వారిచేత వారం వారం వాటిని నడిపిస్తున్నాయి. ఇలాంటి విశిష్టమైన పనిని కొందరు ఎవరికివారు చేస్తున్నారు, సమూహాలుగా కూడా జరుగుతున్నాయి. సమూహాల విషయానికి వస్తే ఉదాహరణకు: కవిసంగమం, కవిసమ్మేళనం, స్నేహకళాసాహితి, తెలుగు కవులు, పుస్తక సమీక్ష, సాహిత్యం, విశ్వసాహితి సమితి, తెలంగాణ పదాలు, ప్రతిలిపి, మన తెలుగు సాహిత్యం, దేశభక్తి సాహిత్యం, తెలుగు సందేహాలు, సమీక్షా సాగరం, ప్రేమ కవితలు, మన కవిత్వం, కవి సాయంత్రం, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, కవితా కథ సాధన, ఆంధ్ర సారస్వత పరిషత్, కొలిమి, సాహితీసేవ, వసంతమేఘం, కవిసంధ్య మొదలైన సమూహాలతో పాటు వేల సంఖ్యలో కథలకి, నవలలకి, విమర్శకి, సాహితీ విషయాలకు సంబంధించిన సమూహాలు ఫేస్‌బుక్‌లో ఉన్నాయి. శ్రోతల్లో మూడు తరగతులకి చెందినవారు ఉన్నట్లుగానే పాఠకుల్లో కూడా మూడు విభాగాలు కనిపిస్తారు. ఫేస్‌బుక్ సమూహంలో వచ్చిన పోస్ట్‌ను క్షుణ్ణంగా చదివి కొత్త విషయాలను గ్రహించాలనే ఆరాటపడే పాఠకులు ఒకరకమైతే, గ్రూప్ నిర్వాహకుల దృష్టిలో పడాలని పోస్ట్ కింద లైక్, కామెంట్, షేర్ చేసేవారు ఇంకొందరు. మరికొందరు పాఠకులు శీర్షిక రాసే రచయితను బట్టి చదువుతారు. ఫేస్‌బుక్ వల్ల పాఠకుల, శ్రోతల సంఖ్య తప్పకుండా పెరిగిందన్నది నిర్వివాదాంశం. కానీ ఆ పాఠకులు ఏ వర్గం నుంచి పెరిగారు అని పరిశీలించి చూస్తే, ఎగువ తరగతి ప్రజలే ఎక్కువగా ఇంటర్నెట్ వాడుతున్నారు. కొంతలో కొంత మధ్య తరగతివారిలో కూడా పాఠకులు, శ్రోతలు ఇంటర్నెట్ వాడకంలో ముందడుగు వేసారు. రోజువారి సంపాదనతో జీవనం సాగించే వారు కాని, పరిమితమైన సంపద కలిగిన వర్గాలవారుకాని ఇంటర్నెట్‌లో ఇంకా పాఠకులుగా మారలేదు. కారణం వీరికి ఇంటర్నెట్ అందుబాటులో లేదు. అందువల్ల బీదవారిలో ఇంటర్నెట్ పాఠకులు ఎవరూ పెరగలేదనే చెప్పుకోవచ్చు. అలాగే కవి, రచయిత ఫేస్‌బుక్ మాధ్యమంలో పోస్ట్ చేసిన రాతల్ని, లేదా చెప్పే విషయాన్ని ఓపికగా చదివి, విని చర్చ చేసే వాతావరణం కొంతమందిలో లేకపోవడం కనిపిస్తుంది. దానివల్ల భావోద్వేగాలు రగిలి చర్చ పక్కదారిపట్టే సందర్భాలు ఎక్కువే ఉంటున్నాయి. ఏదిఏమైనప్పటికీ ఇప్పటి వరకు తెలుగు సాహిత్య విస్తరణలో ఫేస్‌బుక్ గణనీయమైన పాత్ర వహించిందని కచ్చితంగా చెప్పుకోవాల్సిందే. ఇక మీదట కూడా ఈ మాధ్యమం ద్వారా ఇంకా సాహిత్య విస్తరణ జరగాల్సి ఉంది.

## రాత్రికి రాత్రి...

రాత్రికి రాత్రి
నేల రంగులు మార్చుకుంటుంది
కనురెప్పల్లో భద్రంగా దాచుకున్న కల
ఉదయానికల్లా
గచ్చుమీద పడి పగిలిపోతుంది
ఓడింది మాయాజూదంలో అని
సర్వం కోల్పోయిన తర్వాత గానీ అర్థం
కాదు
చేసిన త్యాగానికి
రాజకీయం ట్యాగ్ తగిలిస్తారెవరో
రోడ్డున పడ్డ బతుకులు
శిబిరానికి పునాదిరాళ్లవుతాయి
రాలిన తేదీల్లో
లాఠీఛార్జ్ నెత్తుటి మరకలను
తుడిపేదెవరు?
సాయంత్రపు తొక్కిసలాటల్లో
చితికిన జీవితాల్ని ఎవరు సరిచేస్తారు?
బద్దలైపోయిన కలను
ఎవరు అతికించి ఇస్తారు?
పైకప్పు నిండా ప్రశ్నలు వేలాడుతున్నా
శిబిరం కాళ్ళు ముందుకే నడుస్తాయి
ఎండా వానా చలి
అత్యుత్తమ ప్రతిభను చూపినందుకు
చప్పట్లు దక్కించుకుంటాయి



అంతా దొర్లిపోతూ వుంటుంది
శిబిరం మాత్రం
ఆకలిపేగులతో అక్కడే !
చీలిన దారుల వద్ద ఆగిపోయిన
నడకలు చెప్పే పాఠాలు విని
ఊ కొట్టడానికో, అడ్డంగా తలూపడానికో
సమయంలేని వాళ్ళల్లో నేనుంటాను
కాలంతోపాటు కొట్టుకుపోతున్న వాళ్ళల్లో
నువ్వూ వుంటావు
కన్నుమూస్తే
చేతులారా దానం చేసిన జీవితం
గుచ్చుకుని
శిబిరానికి నిద్ర పట్టదు
కన్నీరు మండని క్షణం ఉండదు
అన్నంలో పురుగులు మసిలినట్టు
నిద్దట్లో ఒక ఉలికిపాటు!
శిబిరం నిద్రను నటించదు
మడమ తిప్పనని
తనకు తానుగా ప్రకటించుకున్న చేయిని
నమ్మడానికి వీల్లేదు
ఒక్క అన్నంముద్దను మూడు ముక్కలు చేసి
విసిరేయడంలోని అసలు గుట్టూ
ప్రాంతానికో కత్తిని కట్టి కోడెపందాలకు
దింపిన
కపట చాతుర్యం వెనుక నిజానిజాలు
శిబిరానికే తెలుసు!
బలిసిన కొమ్ములు పట్టుకుని
రాజ్యం మెడ వొంచేంత వరకూ
ఒక నిర్దిష్ట వెలుగు హామీ దొరికేవరకూ
శిబిరం అక్కడ్నుండి కదలదు !

## ఆలయాల అభివృద్ధి నా ధ్యేయం: కంబాల శ్రీనివాసరావు



గోకవరం ప్రజా పాలన జనవరి 29: దేవాలయాల అభివృద్ధిలో భాగంగా తాను వాగ్దానాలు ఇచ్చినా వాటిని నెరవేర్చేది మాత్రం సర్వేస్వరుడే అని విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట రోజున తంటికొండ వెళ్లే మార్గంలో ఉన్న సిఎండి కే ఎస్ పి వి పిన్స్ లో జరిగిన రామనామ జపం లో,మహా బైక్ ర్యాలీ కార్యక్రమంలో మండలంలో కొన్ని గ్రామాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధి పనుల నిమిత్తం ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా నేడు వీర్లంకపల్లి లో ఉన్న 45 అడుగుల అభయ ఆంజనేయస్వామి దేవాలయానికి లక్షల రూపాయలు,కామరాజుపేట లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయానికి లక్షల రూపాయలు,మల్లవరంలో ఉన్న శివాలయానికి లక్షల రూపాయలు చొప్పున మూడు లక్షలు రూపాయలు అందజేసినట్లు,గోపాలపురం లో ఉన్న ఆలయాలు దుర్గ దేవీ ఆలయం,కోదండ రామలయాలకు సౌండ్ సిస్టంలను ఆలయ కమిటీ వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నేడు యు కొత్తపల్లి మండలం చెందిన ఉప్పాడ,దేవీపట్నం మండలం చెందిన రావిలంక,రంపచోడవరం మండలానికి చెందిన కుంజం విధి,ఉట్ల ఉ సిరిజొన్నలు,కోరుకొండ మండలానికి చెందిన శ్రీ రంగపట్నం, గోకవరం మండలానికి చెందిన అచ్చుతాపురం,తంటి కొండ గ్రామాలకు చెందిన దేవాలయాల కమిటీ వారు హాజరైనట్లు వారి గ్రామంలో ఉన్న దేవాలయాలు అభివృద్ధి పనులు నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలంటూ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు,ఇనుకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్,వల్లూరి జగన్నాధ రావు శర్మ,గ్రామస్తులు, గ్రామ దేవాలయాలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సింహాద్రి



ప్రజా పాలన ప్రతినిధి (జనవరి 29) మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రిరమేష్ బాబు, కృష్ణ- గుంటూరు జిల్లాల జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎం.పీ.పీ మరియు అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అసత్య వార్తనుఖండించిన ఎమ్మెల్యే సింహాద్రి:- రామోజీరావు అసత్య ప్రకటనలు ఆపాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం నడుస్తున్నామని, కట్టుబడి ఉంటామని, రాష్ట్రంలోని పేద ప్రజలకు ముఖ్యమంత్రి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశిస్తే ఎం.పీగా నైనా పోటీ చేయుడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. వార్తాపత్రికలు ఉన్నది ఉన్నట్లుగా రాయాలని, లేనిపోని అసత్యాలు ప్రచారం చేయకూడదు అన్నారు. చంద్రబాబు చెప్పినట్లు చేయడం రామోజీ రావుకి అలవాటుగా మారింది అన్నారు. ఈనాడులో వచ్చిన వార్తను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

## కాకినాడ పార్లమెంట్ జిల్లా ఇన్ఛార్జ్‌గా రావూరి సుధ



పాలకొల్లు, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి) :కాకినాడ పార్లమెంట్ జిల్లా ఇన్చార్జిగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు రావూరి సుధ నియమితులయ్యారు. రావూరి సుధ గతంలో జిల్లా బీజేపీ యువమోర్చ అధ్యక్షునిగా, నెహ్రూ యువకేంద్ర వైస్ చైర్మనుగా, దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ జోనల్ సభ్యునిగా, ఎఫ్.సీ.ఐ రాష్ట్ర డైరెక్టరుగా, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యునిగా, బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ గా, సేవాసప్తహం జిల్లా కన్వీనరుగా, మహాత్మాగాంధీ సంకల్పయాత్ర జిల్లాకన్వీనరుగా సేవలు అందించారు. గత ఎన్నికలలో పాలకొల్లు అసెంబ్లీకి బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేశారు. గత ముప్పైఏళు ్లగా పార్టీకి సేవలు అందిస్తు, ఉభయ గోదావరిజిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్న రావూరి సుదకి పదవి రావడం పట్ల పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని, గత ఐదు ఎన్నికలలో క్రియాశీలకంగా పనిచేసిన అనుభవంతో గోదావరి జిల్లాలో బీజేపీ జెండా ఎగరవేయడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. 1998 ఎన్నికలలో కాకినాడ పార్లమెంటు స్థానంలో కృష్ణంరాజు గెలుపుకు కాకినాడ కృషి చేశానని తిరిగి అదే పార్లమెంటుకు ఇన్చార్జ్ గా రావడం ఎంతో ఆనందంగా ఉందని అందరిని కలుపుకుని తిరిగి ఆస్థానంలో బీజేపీ సత్తా చూపిస్తామని అన్నారు. తనను నమ్మి ఇంత బాధ్యతను తనపై ఉంచిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాధరాజు, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి కి, కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ , రాష్ట్ర ప్రవాస్ యోజన కన్వీనర్ పాక సత్యనారాయణ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ మరియు సంఘ పరివార క్షేత్ర పెద్దలకు, బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులకు, కార్య కర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విలేఖరిపై దాడి హేయమైన చర్య: డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలంలోని గొంది గ్రామంలో ఆదివారం ఈనాడు రూరల్ విలేఖరి వెంకటేశ్వరరావుపై గ్రామస్థాయి వైసిపి నాయకుడు చేసిన దాడిని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో మహిళలకు, రైతులకు, దళితులకే కాక పత్రికా విలేఖరులకు కూడా రక్షణ లేకుండా పోయిందనడానికి ఈ సంఘటనే సాక్ష్యమని ఆ ప్రకటనలో ఆమె మండిపడ్డారు. ఒక పత్రికా ప్రతినిధిపై దాడి చేయడం హేయమైన చర్యని ఈ ప్రభుత్వంలో జరుగుతున్న దారుణాలను వెలుగులోకి తీసుకొస్తే ఈ విధమైన దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజనమని డాక్టర్ రాజ్యలక్ష్మి ప్రశ్నించారు. దాడికి గురైన ఈనాడు విలేఖరి వెంకటేశ్వరరావుకు తక్షణమే న్యాయం చేయాలని, దాడి చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ రాజ్యాలక్ష్మి డిమాండ్ చేశారు.

# షర్మిల కాంగ్రెస్ బూమ్ రాంగ్ అవుతుందా?




ఒంగోలు, జనవరి 29 , ప్రజాపాలన ప్రతినిధి : ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి సోదరి వైఎస్ షర్మిలపై వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. సీఎం జగన్‌తో విబేధించిన షర్మిల కొన్నాళ్ల కిందట కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ బాధ్యతలను చేపట్టారు. పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాజకీ యంగా ఆమె ఫుల్ యాక్టివ్ అయ్యారు. జిల్లాలు వారీగా పర్యటిస్తూ కేడర్‌తో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అధికార వైసీపీతోపాటు సీఎం జగన్మోహన్‌రెడ్డిపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు రోజులు కిందటి వరకు రాజకీయపరమైన విమర్శలకు పరిమితమైన షర్మిల.. తాజాగా కుటుంబపరమైన విమర్శలకు దిగిపోయారు. తన అన్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి, తనకు మధ్య ఉన్న గొడవ, దానికి కారణం ఎవరన్న విషయాలను మీడియా ముఖంగానే ఆమె వెల్లడిస్తున్నారు. కుటుంబంలో వచ్చిన గొడవకు సంబంధించి షర్మిల మాట్లాడుతున్న సమయంలో కాస్త పరుష పదజాలాన్నే వాడుతున్నారు. ఇదే ఇప్పుడు వైసీపీ నేతలను ఆగ్రహానికి గురి చేస్తోంది. షర్మిల చేసే రాజకీయ వ్యాఖ్యలకు అంతే ధీటుగా బదులిస్తున్న వైసీపీ నేతలు.. కుటుంబ పరంగా షర్మిల చేస్తున్న వ్యాఖ్యలను ఖండించడం మినహా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. షర్మిల రోజురోజుకూ దిగజారి వ్యాఖ్యానిస్తున్నారంటూ వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. ఇదే ఇప్పుడు ఆ పార్టీ నేతలకు మింగుడు పడని అంశంగా మారింది. వైఎస్ షర్మిల ప్రజల్లోకి వెళ్లి అధికార వైసీపీపై చేస్తున్న విమర్శలు కొంత వరకు అధికార పార్టీకి ఇబ్బందిగా పరిణమించే అవకాశముందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు రాజకీయ విమర్శలు చేసినప్పుడు.. అంతే ధీటుగా వైసీపీ నేతలు బదులిచ్చేవారు. కానీ, ఇప్పుడు షర్మిల కుటుంబపరమైన అంశాలను బయటకు తీసి ఆరోపణలు చేస్తుండడంతో వైసీపీ నేతలకు మింగుడు పడడం లేదు. షర్మిల చేస్తున్న ఆరోపణలను ఖండించలేక, దానిపై మరింత గట్టిగా విమర్శలు చేయలేక వైసీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఒకరిద్దరు నేతలు బయటకు వచ్చిన షర్మిలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. సజ్జల, రోజా వంటి నేతలు వ్యాఖ్యలతో షర్మిల మరింతగా రెచ్చిపోతున్నారన్న భావన వైసీపీ నేతల్లో ఉంది. షర్మిల రోజురోజుకూ చేసే తీవ్ర వ్యాఖ్యలు ఎన్నికలు ముందు పార్టీకి ఇబ్బందిగా పరిణమించే ప్రమాదముందని పలువురు భావిస్తున్నారు. రాజకీయ విమర్శలు వల్ల ఇబ్బంది లేకపోయినా.. కుటుంబ వ్యవహారాలను బయటకు తెచ్చి ఆరోపణలు చేయడం వల్ల వైఎస్ కుటుంబ ప్రతిష్ట మసక బారుతుం దని, ఇది ఒకరకంగా జగన్మోహ న్‌రెడ్డికి ఇబ్బందికరంగా పరిణ మించే ప్రమాదముందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటు న్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల ప్రజల్లోకి జోరుగా వెళుతున్నారు. అధికార, ప్రతిపక్షాలపై ధీటైన విమర్శలు చేస్తున్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీల్లో టికెట్లు రాని నేతలకు షర్మిల ఇప్పుడు ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారు. ఆయా పార్టీల్లో సీట్ల పంపకాలు తేలిన తరువాత ఎంతో మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కనిపిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లలో అయినా బలమైన అభ్యర్థు లను కాంగ్రెస్ పార్టీలో బరిలో దించే అవకాశం కనిపి స్తోంది. అధికార, ప్రతిప క్షాలపై సమాన స్థాయిలో విమర్శలు చేస్తున్న షర్మిలను రెచ్చగొట్టేలా వైసీపీ నాయ కులు విమర్శలు చేయడం వల్ల అది పార్టీకి ఇబ్బందిగా పరిణమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. షర్మిల పూర్తిగా తెగించి బరిలోకి దిగిన నేపథ్యంలో ఆమెపై ఎంత తక్కువ విమర్శలు చేస్తే వైసీపీకి అంత మేలు కలుగుతుంది. షర్మిలకు ధీటుగా బదులివ్వడం ద్వారా కట్టడి చేయవచ్చని వైసీపీ నేతలు భావిస్తే మాత్రం స్వీయ తప్పిదంగా మారు తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం షర్మిల తన అన్న జగన్మోహన్‌రెడ్డిపై కోపంతో రగిలి పోతున్నారు. ఈ తరుణంలో ఆమెపై వైసీపీ నేతలు చేసే విమర్శలు ఆమెను మరింత రెచ్చగొట్టేందుకు కారణమవుతాయి. కాబట్టి, షర్మిల చేసే ఆరోపణలపై ఆచి, తూచి వ్యవహరించడం ద్వారా రాజకీయ ంగా కొంతైనా వైసీపీకి తగిలే డ్యామేజీకి అడ్డుకట్ట వేయవచ్చని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తు న్నారు. చూడాలి మరి ఆ దిశగా వైసీపీ నాయకులు ఆలోచన చే స్తా రా..? లేదా.




















**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును. ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# అనంత టీడీపీ నుంచి బీసీకేనా...

అనంతపురం, జనవరి 29, ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబాలలో జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీ ఒకటి. జేసీ దివాకర్ రెడ్డి పేరు చెప్పగానే ఏపీలో రాజకీయంగా తెలియని వారు ఉండరు. ఆ కుటుంబం నుంచి గత ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా జేసీ దివాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ కుమార్ రెడ్డి పోటీ చేశారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా పవన్ పోటీ చేస్తాడా.. జేసీ పవన్ కుమార్ రెడ్డికి చంద్రబాబు ఏం చెప్పారనేది ఆసక్తికరంగా మారింది. గత ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ రెడ్డి పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాలకు జేసీ పవన్ కుమార్ రెడ్డి దూరంగా ఉంటూ వస్తున్నారు. గత సంవత్సరం నుంచి జేసీ పవన్ కుమార్ రెడ్డి రాజకీయంగా యాక్టివ్ అవుతారని జేసీ పవన్ రెడ్డి వర్గం చెబుతూ వస్తోంది. గత కొద్ది కాలంగా చేసి పవన్ రెడ్డి పార్టీ మారుతున్నారని కూడా ప్రచారం జోరుగా సాగింది. జనసేన పార్టీ నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏదో ఒక అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటారంటే కూడా చర్చ నడిచింది.. జేసీ పవన్ కుమార్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు



దూరంగా ఉంటూ వస్తుండడం పార్టీ మారుతున్నారన్న వార్తలు రావడంతో కొంతమంది అనంతపురం పార్లమెంటు అభ్యర్థులుగా కొందరు పోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పార్లమెంటు నుంచి ఎవరిని బరిలోకి దింపాల అని సర్వేలు కూడా చేయించినట్టు సమాచారం. చంద్రబాబు నాయుడు కూడా ఈ ఎన్నికల్లో కుల సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని టికెట్లు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సామాజిక సమీకరణాలతో అనంతపురం పార్లమెంటు సమన్వయకర్తగా పెనుగొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శంకర్ నారాయణ నియమించారు. చంద్రబాబు కూడా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తరహాలోనే వెళుతున్నట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా బిసి నాయకులనే బరిలో దించుతున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా జేసీ పవన్ కుమార్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి బోయ సామాజిక వర్గానికి చెందిన తలారి రంగయ్య చేతిలో ఓటమి చవిచూశారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో జేసీ పవన్ కుమార్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి నిన్న చంద్రబాబుని కలవడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. రానున్న ఎన్నికల్లో జేసీ పవన్ కుమార్ రెడ్డికి అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిత్వంపై క్లారిటీ ఇవ్వాలని జేసీ పవన్ రెడ్డి చంద్రబాబును కోరినట్లు తెలుస్తోంది. చంద్రబాబు ఈ అంశాన్ని సున్నితంగా తోసిపుచ్చినట్టు సమాచారం. రానున్న ఎన్నికల్లో అనంతపురం పార్లమెంటు అభ్యర్థులుగా బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యతిని బరిలో దించుతునట్లు జేసీ పవన్ కుమార్ రెడ్డికి, జేసీ ప్రభాకర్ రెడ్డికి చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే అనంతపురం జిల్లా పార్లమెంటు అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీలోని ఇద్దరు సీనియర్ నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం, జనసేన కుటుంబంలో భాగంగా అభ్యర్థుల ఎంపికపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చర్చించిన అనంతరం మరి కొద్ది రోజుల్లోనే అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయంతో సుదీర్ఘ రాజకీయ అనుభవన జేసీ కుటుంబం దీన్ని ఎలా తీసుకుంటుందో అని జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# లోకల్ నేతలకే ఇవ్వాలని వినతి

ఒంగోలు, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి : లోకల్ నాయకుడు ముద్దు.. నాన్ లోకల్ వద్దు అంటూ ప్రకాశంజిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని వైసీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇస్తే లోకల్‌గా పార్టీకోసం పనిచేస్తున్న తమకే ఇవ్వాలంటూ స్థానిక వైసీపీ నేతలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అలాకాదని ఇతర నియోజకవర్గం నుంచి నాయకుడిని బదిలీ చేస్తే తాము ఆ అభ్యర్థి కోసం పనిచేయమని కరాఖండిగా తేల్చి చెప్పేశారు. గిద్దలూరులో సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఇప్పటికే తాను ఈసారి పోటీ చేయనని ప్రకటించడంతో ఎప్పటి నుంచో టికెట్‌పై ఆశలు పెంచుకున్న ఆశావహుల ఆశలకు రెక్కలు వచ్చాయి. ఈసారి టికెట్ మాదేనన్న భరోసాలో ఉంటే హఠాత్తుగా మార్కాపురం నుంచి అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డికి గిద్దలూరు టికెట్ ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతుండటంతో గిద్దలూరు నేతలు మండిపడుతున్నారు. మరోవైపు మార్కాపురంలోనే పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి కూడా గిద్దలూరు నుంచి పోటీ చేసేందుకు సుముఖంగా లేరు. తనకు మార్కాపురం టికెట్ తిరిగి కేటాయిస్తే గెలిచి చూపిస్తానని ఇప్పటికే అధిష్టానం పెద్దలకు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి వివరించారు. ఈ పరిస్థితుల్లో బలవంతంగా బయటి నాయకులను గిద్దలూరుకు పంపించవద్దంటూ స్థానిక నేతలు మొరపెట్టుకుంటున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని బేస్తవారపేటలో స్థానిక నేతలంతా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి గిద్దలూరు వైసీపీ టికెట్ ఆశిస్తున్న కామూరి రమణారెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గిద్దలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో 12 మంది ఎంపీటీసీలు, ముగ్గురు ఎంపీపీలు, ఓ జడ్పిటీసీ, 30 మంది సర్పంచ్‌లు ఉన్నారు.గిద్దలూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి పోటీ చేస్తారని తొలుత ప్రచారం జరిగింది. దీంతో స్థానికంగా టికెట్ ఆశిస్తున్నవారంతా బాలినేని అయితే ఒకే అన్నారు. కానీ మారిన పరిస్థితుల దృష్ట్యా బాలినేని ఒంగోలు నుంచే పోటీలో ఉండటంతో గిద్దలూరులో కొత్తవ్యక్తికి టికెట్ కేటాయించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో స్థానికేతరులకు టికెట్ ఇవ్వొద్దంటూ గిద్దలూరులో నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే గిద్దలూరు నియోజకవర్గంలో గత ఎన్నికల్లో మార్కాపురంకు చెందిన అన్నా రాంబాబును తీసుకొచ్చి పెట్టారని, ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే తమను పట్టించుకోకుండా పార్టీకి నష్టం చేశారని స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు కూడా బయట వ్యక్తులకు టికెట్ ఇస్తే పరిస్థితి ఇంకా దిగజారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని స్థానికులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని సీఎం జగన్?కు విజ్ఞప్తి చేస్తున్నారు. గిద్దలూరు నుంచి పోటీలో తమలో ఎవరికి ఇచ్చినా అంతా కలిసికట్టుగా పనిచేస్తామని చెబుతున్నారు. మరి అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందో వేచిచూడాలి.

# కూటమిలో సీట్ల జగడం...

విజయవాడ, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి :రానున్న ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా అధికార, ప్రతిపక్షాలు పావులు కదుపుతున్నాయి. వైసీపీ సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకున్న టీడీపీ, జనసేన పార్టీలు వచ్చే ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ రెండు పార్టీలతోపాటు బీజేపీని కూడా కూటమిలో చేర్చుకునేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు సాగుతున్నాయి. అన్ని సవ్యంగా సాగితే మరో రెండు వారాల్లో కూటమిపై స్పష్టత వస్తుంది. బీజేపీని కూటమిలో చేర్చే విషయంపై తుది చర్చలు జరిపేందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ వెంటనే తెలుగుదేశం పార్టీ అధినేత కూడా ఢిల్లీకి వెళతారని రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఇదంతా ఒకపక్క జరుగుతుండగా.. మరోపక్క సీట్ల పంపకాలపై కూటమిలో జగడం తప్పేలా లేదన్న ప్రచారమూ సాగుతోంది. తాజాగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు దీన్ని సమర్థించేలా ఉన్నాయి. చంద్రబాబు పొత్తు ధర్మాన్ని విస్మరించి రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడాన్ని సీరియస్‌గా తీసుకున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తాను కూడా రెండు సీట్లలో జనసేన అభ్యర్థులను ప్రకటించారు. ఈ వ్యవహారం ఒక్కసారిగా ఇరు పార్టీల నేతల్లో ఆందోళనకు కారణమైంది. తాజా పరిస్థితులు నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో సీట్ల పంపకాలు కూటమిలో జగడానికి కారణమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషణలు ఉన్నాయి.ఈ రెండు పార్టీల సీట్ల సర్దుబాటు వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. జనసేనకు ఇన్ని సీట్లే ఇస్తారంటూ ఒక వర్గం నుంచి ప్రచారం జరుగుతుండగా, కాదు ఇన్ని సీట్లు ఇస్తారంటూ మరోవైపు ప్రచారం సాగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇప్పటి వరకు రాలేదు. ఇరు పార్టీల్లోనూ 175 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు అనుగుణమైన అభ్యర్థులు ఉన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో వారంతా పని చేసుకుంటూ వెళుతున్నారు. తమకే సీటు వస్తుందంటూ ఇరు పార్టీలకు చెందిన నేతలు అనుచరులు వద్ద చెబుతున్నారు. అయితే, ఇదే ఇప్పుడు ఇరు పార్టీలకు ఇబ్బందిగా పరిణమించే అవకాశముంది. రాష్ట్రంలో సుమారు వంద అసెంబ్లీ స్థానాల్లో ఇరు పార్టీలకు ఒకే నియోజకవర్గంలో ఇద్దరు నుంచి నలుగురు బలమైన నాయకులు ఉంటున్నారు. వీరంతా తమకే సీట్లు వస్తాయన్న నమ్మకంతో పని చేస్తున్నారు. సీట్ల పంపకాల ప్రక్రియ పూర్తయి అక్కడ అభ్యర్థులను ప్రకటిస్తే మిగిలిన వారంతా ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఇరు పార్టీల అగ్రనాయకులను ఆందోళనకు గురి చేస్తోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై ఎంత అభిమానం ఉన్నా.. సీట్లు రాని మరుక్షణం వారంతా తీవ్ర స్థాయిలో స్పందించే అవకాశం ఉంది. ఎన్నికలు ముందు సదరు నాయకులు స్పందించే తీరు ఇరు పార్టీలకు ఇబ్బందిగా పరిణమించే చాన్స్ ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని ఎంత వరకు ఇరు పార్టీల నాయకులు అడ్డుకట్ట వేయగలుగుతారన్నది చూడాల్సి ఉంది. ఒక పక్క వైసీపీ దశలు వారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ ఎన్నికలకు లైన్ క్లియర్ చేసుకుంటూ ముందుకు సాగుతోంది. టీడీపీ, జనసేన మాత్రం ఇప్పటి వరకు ఒక్క జాబితాను కూడా విడుదల చేయలేదు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యరర్థులపై ఒక స్పష్టతను ఇస్తే వారంతా పని చేసుకునేందుకు అవకాశముంటుంది. ఆలస్యం చేయడం వల్ల పార్టీకి ఇబ్బందిగా మారుతుంది. ఇదే విషయాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేసీ దివాకర్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికైనా చంద్రబాబు సీట్లు ప్రకటించాలని కోరారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి బయటకు చెప్పారు.. మిగిలిన నాయకులు ఆ విషయాన్ని చెప్పలేకపోయారు గానీ.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నాయకులు అభిప్రాయం ఇలానే ఉంది. ఆలస్యం చేసే కొద్ది పార్టీకి నష్టమే తప్పా లాభం ఉండదని పలువురు పేర్కొంటున్నారు.

# త్వరలో టెట్ నోటిఫికేషన్

నెల్లూరు, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి : డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఏపీ విద్యాశాఖ కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మంత్రి బొత్స సత్యానారాయణ పలుమార్లు కీలక ప్రకటనలు చేశారు. ఎన్నికలలోపే డీఎస్సీ నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే?. టెట్ పరీక్షకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చేసింది. డీఎస్సీకి ముందు టెట్ పరీక్షను నిర్వహించాలని విద్యాశాఖ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో?. రేపోమాపో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. 2022లో టెట్ పరీక్షను నిర్వహించింది ఏపీ విద్యాశాఖ. ఆ తర్వాత నోటిఫికేషన్ రాలేదు. అయితే కీలకమైన డీఎస్సీ ప్రకటన రానున్న నేపథ్యంలో? చాలా మంది విద్యార్థులు టెట్ పరీక్షపై ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యమంగా 2022, 2023 కాలంలో డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన వారు ఇందులో ఉన్నారు. వీరే కాకుండా?గతంలో క్వాలిఫై కాని అభ్యర్థులు కూడా



టెట్ నిర్వహించి డీఎస్సీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే వీరికి కూడా ఛాన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో? టెట్ పరీక్ష నిర్వహణపై దృష్టిపెట్టింది. టెట్ నిర్వహిస్తే? దాదాపు 5 లక్షల మందికిపైగా రాయవచ్చని విద్యాశాఖ అంచనా వేస్తోంది.మరోవైపు టెట్ రాసే అభ్యర్థుల అర్హతలపై కీలక ఉత్తర్వులను ఇచ్చింది ఏపీ సర్కార్. గతంలో ఉన్న పలు నిబంధనలను మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 1వ తరగతి నుంచి 5 వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లకు నిర్వహించే టెట్-1 పేపర్‌కు రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ), నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (బీఈఎల్ఈడీ) చేసిన వారే అర్హులని తెలిపింది. అంతేకాకుండా?. పేపర్ 1 రాసే అభ్యర్థులు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు టెట్ పేపర్?2ఏ రాసేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరి అనే నిబంధన ఉంది. దీన్ని సవరించి ఆ మార్కులను 40 శాతానికి తగ్గించింది. వచ్చే టెట్ నోటిఫికేషన్ కు ఈ నిర్ణయాలను వర్తింపజేయనున్నారు.గతంలో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ చేసిన వాళ్లు కూడా అర్హులు అవుతారని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి చెప్పింది. అందుకు అనుగుణంగా చాలా రాష్ట్రాల్లో బీఈడీ పూర్తి చేసిన వాళ్ల కూడా ఎస్జీటీకి అర్హులయ్యారు. కానీ గతేడాది ఈ నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఫలితంగా బీఈడీ చేసినవాళ్లకు ఎస్జీటీ పోస్టులకు రాసే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే ఏపీ సర్కార్ కూడా ఈ సవరణ ఉత్తర్వులు ఇచ్చింది.త్వరలోనే విడుదల చేయబోయే ఏపీ డీఎస్సీలో సుమారు 6 వేల నుంచి 10 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయనున్నట్లు సమాచారం. వీటిలో ఎస్జీటీ పోస్టులు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాల వారీగా ఖాళీల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.

# లావు స్థానంలో అనిల్ కుమార్ యాదవ్

గుంటూరు, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న అధికార వైసీపీ అందుకు అనేక ప్రయత్నాలను చేస్తోంది. ఇప్పటికే అనేక చోట్ల అభ్యర్థులను మారుస్తుండగా, మరికొన్ని చోట్ల అభ్యర్థులకు స్థాన చలనం కలిగిస్తున్నారు. తాజాగా మరో ఆసక్తికరమైన నిర్ణయం దిశగా వైసీపీ అడుగులు వేస్తోంది. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్‌ను వచ్చే ఎన్నికల్లో నరసారావుపేట్ల పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి దించేందుకు వైసీపీ సిద్ధమవుతోంది.ఇక్కడ సిటింగ్ ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలు కొద్దిరోజులు కిందటే వైసీపీకి, ఎంపీ స్థానానికి రాజీనామా చేశారు. ముందు నుంచీ ఈ స్థానంపై వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఈ పార్లమెంట్ స్థానాన్ని తప్పక గెలవాలని భావిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి బలమైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సిటింగ్ ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలను గుంటూరు ఎంపీ స్థానానికి బదిలీ చేయాలని వైసీపీ అధిష్టానం నిర్ణయించింది. ఇందుకు ఎంపీ అంగీకరించక పోవడంతో కొద్దిరోజులపాటు ఈ స్థానంపై తర్జనబర్జన కొనసాగింది. అనూహ్యంగా శ్రీకృష్ణదేవరాయలు పార్టీకి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి అభ్యర్థిని ఖరారు చేయడంపై వైసీపీ దృష్టి సారించింది.ముందుగా నాగార్జున యాదవ్‌కు ఈ స్థానాన్ని కేటాయించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి భావించినట్టు ప్రచారం జరిగింది. కానీ, ఈ పార్లమెంట్ స్థానం పరిధిలో ఎక్కువ మంది బీసీ ఓటర్లు ఉండడంతో.. అదే సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ వ్యక్తిని బరిలోకి దించడం ద్వారా అసెంబ్లీ స్థానాలపై పట్టు సాధించవచ్చని సీఎం భావించారు. ఇందుకు అనిల్ కుమార్ యాదవ్ సరైన



వ్యక్తిగా భావించిన వైసీపీ అధిష్టానం ఈ మేరకు నిర్ణయాన్ని మాజీ మంత్రి చెవిలో వేసింది. అధిష్టానం నిర్ణయమే తన నిర్ణయమని చెబుతూ ఉండే అనీల్ కుమార్ యాదవ్ పార్లమెంట్‌కు వెళ్లేందుకు సిద్ధమైనట్టు చెబుతున్నారు. ఈ మేరకు అనుచరులతో సమాలోచనలను కూడా మంత్రి చేశారని చెబుతున్నారు. నరసారావు పేట పార్లమెంట్ స్థానం పధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులంతా ఇక్కడి నుంచి బలమైన అభ్యర్థిని పార్లమెంట్‌కు పోటీ చేయించాలని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ పేరును ప్రతిపాదించగా, ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా సానుకూలంగా స్పందించడంతో వైసీపీ ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తోంది. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో.. మూడు స్థానాలు నుంచి రెడ్డి, రెండు స్థానాలు నుంచి కమ్మ, మరో రెండు స్థానాలు నుంచి కాపు సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారు. అంటే, ఏడు అసెంబ్లీ స్థానాలు నుంచి ఓసీ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు బరిలోకి దిగుతుండడంతో.. పార్లమెంట్ స్థానం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని బరిలోకి దించడం సామాజిక సమతుల్యాన్ని పాటించినట్టు అవుతుందని పార్టీ అధిష్టానం భావిస్తోంది. లావు శ్రీ కృష్ణదేవరాయలు వంటి బలమైన వ్యక్తి పార్టీ నుంచి వెళ్లిపోయిన నేపథ్యంలో అంతే బలమైన అభ్యర్థిని బరిలోకి దించాలని వైసీపీ లెక్కలు వేసింది. బీసీ సామాజికవర్గంలో బలమైన నేతగా పేరుగాంచిన అనిల్ కుమార్ యాదవ్ అయితే ఆయా అసెంబ్లీ స్థానాలపై కూడా ప్రభావం ఉంటుందని వైసీపీ లెక్కలు వేసి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం మేరకు నడుచుకుంటానని గతంలో అనేకమార్లు ప్రకటించిన అనిల్ కుమార్ యాదవ్.. తాజా నిర్ణయం పట్ల కూడా సానుకూలంగానే స్పందించినట్టు చెబుతున్నారు. నెల్లూరు సిటీ నుంచి పోటీ చేసే ఉద్దేశంలో ఆయన అందుకు అనుగుణంగానే పని చేసుకుంటున్నారు. తాజాగా అధిష్టానం ఎంపీగా వెళ్లమని ఆదేశిస్తుండడంతో ఆ దిశగా పయనించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీకి ఎక్కడకు వెళ్లమంటే అక్కడికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు అనిల్ కుమార్ సన్నిహితులు వద్ద చెబుతున్నారు. మంచి వాగ్ధాటి కలిగిన నాయకుడిగా వైసీపీలో అనిల్ కుమార్‌కు పేరుంది. నరసారావుపేటకు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసినా.. అక్కడి ప్రజలు అక్కున చేర్చుకుంటారన్న నమ్మకాన్ని అనిల్ కుమార్ వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, జగన్ అన్న తనను విజయ తీరాల వైపు చేరుస్తారన్న నమ్మకాన్ని అనిల్ వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే, నెల్లూరు సిటీ సీటును మాత్రం తాను సూచించే వ్యక్తికి ఇవ్వాలని పట్టుబట్టే అవకాశముందన్న ప్రచారమూ జరుగుతోంది. అయితే, ఇప్పటి వరకు అనిల్ కుమార్ యాదవ్ నోటి నుంచి అటువంటి మాటలు రాలేదు గానీ సన్నిహితులు మాత్రం ఈ మేరకు చెబుతున్నారు. చూడాలి మరి వైసీపీ అధిష్టానం ఎంపీగా అనిల్ కుమార్ పేరును ఖరారు చేసి.. నెల్లూరు సిటీకి మరో అభ్యర్థిని బరిలోకి దించుతుందా..?

# 76వ బడ్జెట్ కు వేళాయెరా...

ఢిల్లీ: దేశమంతటి దృష్టి ఇప్పుడు ఫిబ్రవరి గురువారంపైనే ఉంది. ఎందుకంటే ఆ రోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెడతారు. ఎన్నో ఆశలు, పేదలకు వరాలు, పన్ను చెల్లింపుదారులకు ఊరట, పరిశ్రమలకు ఊతం ఇచ్చేలా ఎలా ంటి నిర్ణయాలు తీసుకో వాలన్నా మన నిర్మలమ్మ చేతుల్లోనే ఉంది. ఈ ఏడాది వరుసగా ఆరోసారి నిర్మల బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. మరికొద్ది నెలల్లో దేశం ఎన్నికలకు సమాయత్తం అవుతున్న తరుణంలో ఈసారి ఆమె మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెడతారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ అవసరమైన ఖర్చుల కోసం ప్రకటించేదే మధ్యంతర బడ్జెట్. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక పూర్తి స్థాయిలో బడ్జెట్ ను ప్రజల ముందుకు తీసుకువస్తారు. 1947 నుంచి చూస్తే.. ఒక్కో ఏడాది ఒక్కో బడ్జెట్ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంవైపు నడిపేలా అప్పటి ఆర్థిక మంత్రులు ప్రణాళికలు రచించారు. ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుని నిలబడేలా.. దేశం వృద్ధి వైపు పరుగులు తీసేలా పలువురు విత్త మంత్రులు చేసిన కృషి అభినందనీయం. మరి అప్పటి నుంచి ఇప్పటి వరకూ భారతదేశ వద్ద ముఖచిత్రంలో కొన్ని కీలక ఘట్టాలను ఓసారి చూస్తే.. 1947 - 48 ఆర్థిక ఏడాదికి సంబంధించి భారత ఆర్థిక మంత్రి ఆర్. కే.షణ్ముఖం చెట్టి 1947, నవంబర్ 26న దేశ తొలి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ కింద రూ.197.39 కోట్లు కేటాయించగా.. ఇందులో దాదాపు రూ.92.74 కోట్లు అంటే సుమారు 46 శాతం రక్షణ సేవల కోసం కేటాయించబడింది. 1948లో తొలిసారిగా ఆర్థిక మంత్రి 'మధ్యంతర బడ్జెట్' అనే పదాన్ని ఉపయోగించారు. దీంతో తర్వాత ఇదే ఆనవాయితీగా.. మధ్యంతర బడ్జెట్ అనే ప్రక్రియ కొన సాగింది. 1949 -50లో భారత ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మత్తై బడ్జెట్ సమర్పించగా.. ఈ బడ్జెట్ లో ప్రభుత్వం క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ రద్దు చేసింది. అయితే, ఇది తర్వాత 1956 - 57 బడ్జెట్ సమయంలో పునరుద్ధరించారు. ప్రధాన మంత్రి నేతృత్వంలోని ప్రణాళికా సంఘం ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా 1950 -51 బడ్జెట్ లో ప్రకటించి ంది. దేశ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ఈ ప్రణాళికా సంఘం రూపొందించింది. ఇక 1951-52 ఏడాది బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి చింతామన్ ద్వారకానాథ్



దేశ్ ముఖ్ సమర్పించారు. ఈ బడ్జెట్ లో మొ త్తం ఆదాయం అంచనా రూ.36 9.89 కోట్లుగా ఉండగా.. వ్యయం రూ.375.43 కోట్లు ఉ ంది. రూ.5.54 కోట్ల లోటును మిగిల్చి ంది. ఆ తర్వాత ఏడాది కూడా బడ్జెట్ లోటు రూ.75.6 కోట్లుగా అంచనా వేయబడింది. ఆ తర్వాత ఏడాది బడ్జెట్ లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల కనీస ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని మునుపటి రూ.3,600 నుంచి రూ.4,200 (సుమారు 17 శాతం) వరకు పెంచారు. 1955-56 ఏడాదికి ద్వారకానాథ్ దేశ్ ముఖ్ సమర్పించిన బడ్జెట్ లో వివాహం అయిన వారికి, వివాహం కాని వ్యక్తులకు వేర్వేరుగా పన్ను మినహాయింపు పరిమితులను ప్రతిపాదించారు. పెళ్లైన జంటలకు రూ.2,000, పెళ్లి కాని వ్యక్తులకు రూ.1,000 పరిమితిని కొనసాగించారు. ఆ తర్వాత ఏడాది మొత్తం బడ్జెట్ రూ.545.43 కోట్లు ప్రతిపాదించగా.. రక్షణ సేవలకు రూ.203.97 కోట్లు, సివిల్ హెడ్ లకు రూ.341.46 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్ ను ఇంగ్లీష్ తో పాటు హిందీలోనూ ముద్రించారు. 1957 - 58లో భారత ఆర్థిక మంత్రి టి.టి.కృష్ణమాచారి కేంద్ర బడ్జెట్ ప్రకటించగా.. కొత్తగా వెల్త్ ట్యాక్స్ ఆవిష్కరించింది. ఇది ఓ కొత్త పన్నుల ప్రత్యక్ష విధానంగా కొనసాగింది. 1958 - 59లో కేంద్ర బడ్జెట్ ను ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి అయిన జవహర్ లాల్ నెహ్రూ సమర్పించారు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా ఓ ప్రధాని బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పుడు ప్రధాని బడ్జెట్ సమర్పించే బాధ్యతలు నిర్వర్తించాలని నిర్ణయిం చుకున్నారు. ఈ బడ్జెట్ లోనే గిఫ్ట్ ట్యాక్స్ అనే కొత్త పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టారు. అటు తర్వాత 1960 - 61లో భారత ఆర్థిక మంత్రి మొరార్జీ ఆర్.దేశాయ్ బడ్జెట్ సమర్పించగా ఇందులో జూంతో దిగుమతి ఒప్పందం అయిన 'ఖఒ480' కోసం ప్రభుత్వం అంచనాలను విడుదల చేసింది. 1959లో సంతకం చేసిన ఈ ఒప్పందం ప్రకారం, ఆ సమయంలో రూ.122 కోట్ల విలువైన ఆహార ధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి జూ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 1965-66 ఏడాదికి కేంద్ర బడ్జెట్ ను భారత ఆర్థిక మంత్రి టి.టి.కృష్ణమాచారి సమర్పించారు. ఈ బడ్జెట్ లో నల్లధనంపై వ్యతిరేకంగా తొలి అడుగు పడింది. ప్రభుత్వం లెక్కల్లో లేని సంపద కోసం స్వచ్ఛంద వెల్లడి పథకాన్ని ఇందులో ప్రారంభించింది. దేశంలో నల్లధనం, పన్ను ఎగవేత వంటి వాటిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం చేసిన మొదటి ప్రయత్నం ఇదే. ఆ తర్వాతి సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ల్లో 'స్పౌజ్ అలవెన్స్' అనే విధానం రద్దు, కొత్త పారిశ్రామిక సంస్థలు, నౌకలకు పన్ను సెలవు రాయితీని పొడిగిస్తూ ఆర్థిక మంత్రులు నిర్ణయం తీసుకు న్నారు. 1973-74లో బడ్జెట్ ను భారత ఆర్థిక మంత్రి యశ్వంతరావు చవాన్ సమర్పించారు. ఈ ఏడాది ఆర్థిక లోటు రూ.550 కోట్లుగా ఉండగా.. ఈ బడ్జెట్ ను 'బ్లాక్ బడ్జెట్' అని పిలుస్తారు. భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయం అది. ఆ తర్వాత ఏడాది దేశ ఆదాయపు పన్ను వ్యవస్థ పునర్నిర్మాణానికి వేదికను సుగమం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఫలితంగా, గరిష్ట ఉపాంత ఆదాయపు పన్ను రేటును 97.75 శాతం నుంచి 75 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2023-24లో నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 'అమృత్ కాల్' వృద్ధిపై దృష్టి సారించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ఈ బడ్జెట్ లో పలు అంశాలను పొందుపరిచారు. ఈ బడ్జెట్ కు 'అభివృద్ధికి సప్తఋ?షి', లేదా 'అభివృద్ధికి ఏడు స్తంభాలు' అనే పేరు పెట్టారు. అందులో సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిలో చివరి మైలుకు చేరుకోవడం, మౌలిక సదుపాయాల పెట్టుబడి, హరిత వృద్ధి, యువశక్తి, పూర్తి స్థాయిలో సామర్థ్యాలను వాడుకోవడం వంటి వాటిని సూచిస్తుంది. అలాగే, ఈ బడ్జెట్ లో భారతీయ రైల్వేలకు రికార్డు స్థాయిలో రూ.2.4 ట్రిలియన్ల బడ్జెట్ కేటాయింపులు చేశారు. మరి, 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మధ్యంతర బడ్జెట్ ను నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్నారు. మరి ఈసారి ఎవరికి వరాలిస్తారో.? ఎవరికి కోతలు పెడతారో.? అనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

## పంచాయతీ కార్యదర్శి కి ఘనంగా సన్మానం చేసిన సర్పంచి పాలకవర్గం




అవనిగడ్డ ప్రజా పాలన ప్రతినిధి. జనవరి 29 గణతంత్ర దినోత్సవంలో భాగంగా చల్లపల్లి పంచాయతీకార్యదర్శి పీ.వీ. మాధవేంద్రరావుని సర్పంచ్ మరి యు పాలకవర్గం ఘనంగా సన్మాని ంచారు. జనవరి 26వ తేదీ గణ తంత్ర దినోత్సవంలో కలెక్టర్ రాజా బాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా పుర స్కారాన్ని అందుకున్నారు. వైసీపీ నాయకులు, టిడిపి నాయకులు సన్మాన ంలోపాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో వై.సి.పీ నాయకులు వెనిగళ్ళ. తారక జగదీష్, పి.ఎ.సి.ఎస్ చైర్ పర్సన్ రాజోలు. నాగ సీతారామారావు ( ఫణి ) చేనేత సొసైటీ నాయకులు వై.గంగాధర్ రావు, అల్లంశెట్టి వెంకటాచలం, ఉప్పాల. మోహన్ రావు, వి.అర్జున్ రావు, ఆకుల. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేనున్నానంటూ..నిజం గెలవాలంటూ.. మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పేందుకు భువనేశ్వరి పర్యటన

**వివరాలు వెల్లడించిన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**
**రేపు బాపట్ల పార్లమెంట్ పరిధిలో పర్యటన, రేపల్లె ,పర్చూరు నియోజకవర్గాల్లో పరామర్శలు**

పర్చూరు, జనవరి 29, ప్రజాపాలన : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో, కలత తో మృతిచెందిన కుటుంబాలకు భరోసా కల్పించేందుకు, నేనున్నానంటూ...నిజం గెలవాలంటూ, నారా భువనేశ్వరి బాపట్ల పార్లమెంట్ పరిధి లో, ఈనెల 30న పర్యటిస్తారని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేసిన చంద్రబాబు అక్రమ అరెస్టుతో, రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది కలత చెంది ఆందోళనతో మృతి చెందారన్నారు. చం ద్రబాబు అక్రమ అరెస్టుతో మరణించిన ఆయా కుటుంబాలకు, ధైర్యం చెప్పేందుకు భువనమ్మ వస్తున్నారని, మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు అండగా నిలవాలన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి భరోసా ఇస్తారనే నమ్మకంతోఉన్న అనేకమంది గుండె పగిలి మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. గత ఏడాది చంద్రబాబు అక్రమ



అరెస్టును నిరసిస్తూ, రాజమహేంద్రవరంలో సత్యమేవ జయతే దీక్షలో, చంద్రబాబు అక్రమ అరెస్టు తో, మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటానని, భువనమ్మ మాట ఇచ్చారన్నారు. నేను ప్రజలతో ఉంటా, పోరాడుతా.., అన్నారని, ఆ మాట ప్రకారం నిజం గెలవాలనే కార్యక్రమంతో, భువనేశ్వరమ్మ ఆయా కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు, రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నార న్నారు. ఈనెల 30వ తేదీన బాపట్ల పార్లమెంట్ పరిధిలో, నిజం గెలవాలని కార్యక్రమాన్ని భువనేశ్వరమ్మ నిర్వహిస్తున్నారని తెలిపారు. గన్నవ రం ఎయిర్పోర్ట్ వద్ద ఉదయం11:30 కు బయలుదేరి, రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లికి మధ్యాహ్నం 1.50 గంటలకు చేరుకుంటారని తెలి పారు. అక్కడ నుంచి 2.10కి ఆరుంబాక చేరుకుంటారని, అక్కడ 40నిమిషాలు భోజనం విరామం తీసుకుంటారన్నారు. అక్కడ నుంచి బాపట్ల, జమ్ములపాలెం, రేటూరు, అప్పాపురం, కాకుమాను, పెదనందిపాడు మీదుగా 4:30 గంటలకు పర్చూరు నియోజకవర్గ చిన నందిపాడు చేరు కుంటారన్నారు. అక్కడ మువ్వా సింగారావు నివాసానికి చేరుకుని, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతారని తెలిపారు. అక్కడి నుంచి పర్చూరు మీదుగా, సాయంత్రం 5.30 గంటలకు యద్దనపూడి చేరుకుంటారని, అక్కడ మృతి చెందిన టెక్కెం నాగేశ్వరరావు కుటుంబ సభ్యుల ను, పరామర్శిస్తారని వివరించారు. అనంతరం మార్టూరు మీదుగా ఒంగోలు చేరుకుంటారని తెలిపారు.

## విజయమ్మను శరణు... కోరిన జగన్!

విజయవాడ, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి : షర్మిల దూకుడుకు జగన్ కలవరపాటుకు గురవుతున్నారు. ఆమెతో నష్టం తప్పదని భావిస్తున్నారు. కుటుంబాన్ని చీల్చింది జగన్ అని.. దానికి మా అమ్మే సాక్ష్యం అని షర్మిల చెప్పేసరికి జగన్ కు మైండ్ బ్లాక్ అయింది. షర్మిల అన్నంత పని చేస్తుందని గ్రహించిన జగన్..అమ్మను తన రూట్లోకి తెచ్చుకోవాలని చూస్తున్నారు. అందుకే అమ్మకు ఫోన్ చేసి సాయం కోరుతున్నారు. పీసీసీ పగ్గాలు చేపట్టిన దగ్గర నుంచి షర్మిల రోజురోజుకు డోస్ పెంచుతున్నారు. జగన్ అవినీతిని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు ఆయన నైజాన్ని బయటపెడుతుండడంతో నష్టం తప్పదని వైసీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. అంతటితో ఆగని షర్మిల తల్లి విజయమ్మ ప్రస్తావన తీసుకొచ్చేసరికి జగన్ కు ఏం చేయాలో పాలు పోవడం లేదు. అమ్మను తన వైపు తిప్పుకోవడమే శ్రేయస్కరమని ఆయన ఒక నిర్ణయానికి వచ్చారు. వైసీపీలో వైఎస్సార్ లేరని.. వై అంటే వైవి సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణారెడ్డి అంటూ షర్మిల సెటైరికల్ గా మాట్లాడారు. దాచుకోవడం, దోచుకోవడమే జగన్ పని అని.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనతో పోలిక ఏంటని ప్రశ్నించారు. దీంతో షర్మిల వ్యాఖ్యలు ప్రజల్లోకి బలంగా వెళ్ళాయి. ముఖ్యంగా వైఎస్ అభిమానుల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎక్కువమంది షర్మిల



వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. ఇలానే కొనసాగితే మెజారిటీ వైఎస్సార్ అభిమానులు జగన్ కు దూరం కావడం తథ్యం. షర్మిలను కట్టడి చేయడానికి జగన్ చేయని ప్రయత్నం లేదు. వైసీపీ సోషల్ మీడియాతో పాటు రాష్ట్రస్థాయి నేతలను సైతం రంగంలోకి దించారు. అయినా సరే ఆమె వెనక్కి తగ్గడం లేదు. దీంతో ఇప్పుడు జగన్ కు తల్లి విజయమ్మ గుర్తుకొచ్చింది. చెల్లిని కట్టడి చేయలేకపోతే తనకు ఇబ్బందులు తప్పవని గ్రహించిన జగన్ నేరుగా తల్లికి ఫోన్ చేసి శరణు కోరారు. సీఎం జగన్ తల్లికి నేరుగా ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. ప్రాధేయ పడినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది.. దానికి షర్మిల ఆజ్యం పోస్తోంది. ఒకవేళ నేను ఓడిపోతే జైలుకెళ్లాల్సి ఉంటుంది. అదే జరిగితే కేసుల్లో శిక్ష పడే అవకాశం ఉంది. నా జీవితం జైలుకే అంకితమైపోతుంది. నువ్వు రావాలి అమ్మా అంటూ జగన్ బతిమిలాడుకున్నట్లు తెలుస్తోంది. అయితే జగన్ చెప్పిన మాటలకు తల్లిగా విజయమ్మ కరిగిపోయినట్లు సమాచారం. జగన్ కు సాయం చేసేందుకు ఆమె ముందుకు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయనకు మద్దతుగా ప్రచారం చేయడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇన్నాళ్ళు ఆమె కూతురు షర్మిల వైపే ఉన్నారు. ఆమె తెలంగాణలో రాజకీయ పార్టీ పెట్టడంతో వైసిపి గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. కొన్ని సందర్భాల్లో ఆమె షర్మిల కోసం రోడ్డు ఎక్కారు. ఇప్పుడు కుమారుడు వైపు వెళతా అనడంతో షర్మిల అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే షర్మిల కాదంటున్న జగన్ గడ్డు పరిస్థితుల దృష్ట్యా ఆయనకు మద్దతుగా ప్రచారం చేయాలని విజయమ్మ నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీనిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే జగన్ వైఖరిపై వైసీపీ లోనే భిన్న స్వరాలు వినిపి స్తున్నాయి. మొన్నటి వరకు జగన్ తనను చూసి ప్రజలు ఓటు వేస్తారని చెప్పుకొచ్చారు. తల్లి, చెల్లిని దూరం చేశారని విమర్శ వచ్చినప్పుడు వైసిపి నుంచి ఆ స్థాయిలో ప్రతిస్పందన లేదు. షర్మిలకు అంత సీన్ లేదని చాలా తేలిగ్గా తీసుకున్నారు. తెలంగాణ రాజకీయాల్లో విఫలమైన ఆమె ఏం చేస్తుందిలే అంటూ ఎద్దేవా చేశారు. కానీ రోజురోజుకు ఆమె విమర్శలు పెరగడంతో జగన్ కు ఏం చేయాలో పాలు పోవడం లేదు. షర్మిల కామెంట్స్ పాజిటివ్ ఓటు బ్యాంకు పై ప్రభావం చూపుతు న్నాయి. వైసిపి సంప్రదాయ ఓటర్లు దూరమవుతారన్న ఆందోళన జగన్ లో కనిపిస్తోంది. దానికి కొంత వరకు కట్టడి చేయాలంటే తల్లి విజయమ్మ అవసరం. అందుకే జగన్ తల్లిని శరణు కోరుకుం టున్నారని విశ్లేషకులు అభిప్రాయ పడుతు న్నారు.

## ఏపీలో ఎన్నికల ప్రక్షాళన

తిరుపతి, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. మార్చిలో నోటిఫికేషన్ వెల్లడించడంతో పాటు ఏప్రిల్ లో పోలింగ్ పెట్టేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల సన్నాహాల్లో కీలకమైన అధికారుల బదిలీ ప్రక్రియ ప్రారంభమైంది.



రాష్ట్రవ్యాప్తంగా 21 మంది ఐఏఎస్ లను 92 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేయడంతో పాటు పలుచోట్ల పోస్టింగ్స్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇలా బదిలీ అయిన వారిలో మున్సిపల్ కమిషనర్లు, అదనపు కమిషనర్ కూడా ఉన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం వీరిని ప్రభుత్వం బదిలీ చేసింది. ఒకే చోట మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసిన వారు, వచ్చే జూన్ 30 నాటికి మూడేళ్లు సర్వీస్ పూర్తయ్యే వారిని బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సొంత జిల్లాలో కాకుండా ఇతర జిల్లాలకు వీరిని బదిలీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఎన్నికల నేపథ్యంలో ఈసీ మార్గదర్శకాల మేరకు ఈ బదిలీలు జరిగాయని తెలుస్తో ంది. చాలా మంది మున్సిపల్ కమిషనర్లు సొంత జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. అటువంటి వారు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే విమర్శలు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఎలక్షన్ కమిషన్ ఏ అధికారిని సొంత జిల్లాలో ఉండకుండా చూడాలని భావిస్తోంది.

